RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 23 మే 2026 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:299

# అదనపు ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టండి

# లీకేజీలను అరికట్టి, బడ్జెట్ లక్ష్యాలను అందుకోవాలి

## రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రాష్ట్ర ఆర్థిక పురోగతిని పరుగులు పెట్టించేందుకు, ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అవసరాలకు అనుగుణంగా అదనపు ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన 'రిసోర్స్

మిగతా 3 లో

## రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ

న్యూఢిల్లీ ఎన్నికల సంఘం రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్తో సహా 10 రాష్ట్రాల నుంచి రాజ్యసభ ఎంపీలకు ఎన్నికలు జరగను న్నాయి. జూన్ 1వ తేదీన నోటిఫికేషన్ జారీ, జూన్ 18వ తేదీన పోలింగ్ జరగుతాయి. అదేరోజు సాయంత్రం కౌంటింగ్ జరుగుతుంది.

# వారికి రెజర్వేషన్స్ అవసరమా?

## రిజర్వేషన్ల అంశంపై శుక్రవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



న్యూ డిల్లి మే 22 ; రిజర్వేషన్ల అంశంపై శుక్రవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్ అధికారులుగా ఉన్న పిల్లలకు వీటి అవసరం ఏంటని ప్రశ్నించింది. ఈ మేరకు జస్టిస్ బి.వి. నాగారత్న, జస్టిస్? ఉజ్జల్ భూయాన్లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది. వెనకబడిన తరగతుల్లోని సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి

మిగతా 3 లో

# హైదరాబాద్ లో టెస్లా ఇవి కార్ల షోరూం...



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఇవి వాహనాల దిగ్గజ సంస్థ టెస్లా త్వరలో హైదారాబాద్ లో విక్రయ, సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. శుక్రవారం నాడు ఆ సంస్థ ఇండియా ప్రతినిధులను ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో బేటీ అయిన సందర్భంగా తాము ఇక్కడ అమ్మకాలు ప్రారంభించేందుకు ఆసక్తితో ఉన్నటు వెల్లడించారు.

విద్యుత్తు వాహనాలు, ఇంటెలిజెంట్ మొబిలిటీ వ్యవస్థలకు అవసరమైన అత్యాధునిక సాంకేతికతలతో కూడిన ఎకోసిస్టంను తెలంగాణాలో అభివృద్ధి చేసినట్టు ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ సందర్భంగా తెలిపారు. సెమీ కండక్టర్ డిజైన్, ఆటోమొబైల్ సాఫ్ట్ వేర్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డీప్ టెక్నాలజీ రంగాలకు ప్రధాన కేంద్రంగా రాష్ట్రం ఎదిగిందని చెప్పారు. హైదరాబాద్ లో టెస్లా విద్యుత్తు వాహనాల సేల్స్, సర్వీసు సెంటర్లను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన టెస్లా ఇండియా జనరల్ మేనేజర్ శరద్ అగర్వాల్, లీడ్ పబ్లిక్ పాలసీ, బిజినెస్ డెవలప్మెంట్ డైరెక్టర్ రజత్ లను శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. టెస్లా ఇప్పటి వరకు దేశంలో నాలుగు సేల్స్ షోరూంలను ఏర్పాటు చేయగా తదుపరి కేంద్రంగా హైదరాబాద్ ను ఎంపిక చేసుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసారు.

టెస్లా కేవలం ఇవి కార్ల కంపెనీ మాత్రమే కాదని, ఎలక్ట్రిక్ వాహనాల సాఫ్ట్వేర్, సెమీకండక్టర్లు, కృత్రిమ మేధస్సు (ఏఐ), రోబోటిక్స్, బ్యాటరీ టెక్నాలజీలు, అధునాతన తయారీ రంగాల్లో నూతన ఆవిష్కరణలను పరిచయం చేసిన సంస్థగా ఎదిగిందని మంత్రి పేర్కొన్నారు. టెస్లా దీర్ఘకాలిక సాంకేతిక లక్ష్యాలకు తెలంగాణలో ఉన్న ఎకోసిస్టం బాగా సరిపోతుందని ఆయన తెలిపారు.

నగరంలో ఉన్న సెమీకండక్టర్ సంస్థలు ప్రపంచవ్యాప్తంగా తదుపరి తరం ఎలక్ట్రిక్, స్మార్ట్ మొబిలిటీ వ్యవస్థలకు అవసరమైన చిప్స్, సెన్సార్ల అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్నాయని తెలిపారు.

దేశంలో ప్రస్తుతం కార్ల మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాల వాటా సుమారు 4 శాతం మాత్రమే ఉందని, ఈ రంగంలో భారీ అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు.

తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు, హైదరాబాద్ను క్లీన్ టెక్నాలజీ, ఆధునిక మొబిలిటీకి ప్రపంచస్థాయి కేంద్రంగా అభివృద్ధి చేసే సంకల్పంతో ఉందని పేర్కొన్నారు.

తెలంగాణలో టెస్లాకు సంబంధించిన అనుబంధ పరిశ్రమల విస్తరణ అవకాశాలను పరిశీలించాలని మంత్రి టెస్లా ప్రతినిధులను కోరారు. పరిశ్రమలు, సాంకేతిక రంగాల్లో పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. సమావేశంలో ప్రభుత్వ ఐటి సలహాదారు సాయికృష్ణ, టిజిఐఐసి ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, ప్రత్యేక కార్యదర్శి రఘురామ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరుతో "సంత్ సేవాలాల్ కార్పొరేషన్" ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి.



ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసిన లంబాడ ప్రజాప్రతినిధులు. లంబాడీల ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరుతో "సంత్ సేవాలాల్ కార్పొరేషన్" ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి.

అలాగే ఎస్సీ, ఎస్టీ కమిషన్ నుంచి ఎస్టీ కమిషన్ను వేరు చేసి ప్రత్యేక హోదా కల్పించాలని విజ్ఞప్తి.

సీఎంను కలిసిన ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు మురళీ నాయక్, రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ , అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, తెలంగాణా గిరిజన డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ట్రైకార్) చైర్మన్ బెల్లయ్యనాయక్ .

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు కృషి చేస్తా... మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మీరు 22 2026 ములుగు** శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన టి యు డబ్ల్యూ జే(ఐజేయు) యూనియన్ కార్యవర్గం మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి, మెమొంటో అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో జర్నలిస్టులు ఐకమత్యంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జర్నలిస్టులో సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. త్వరలోనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్య అయిన ఇళ్ల స్థలాలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే మంచి శుభవార్త వెలువడనుందని తెలిపారు. అనంతరం జర్నలిస్టులకు శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ,ఎస్పీ లను మర్యాద పూర్వకంగా కలిసి మెమంటో అందించి, శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో ×జీఖ జిల్లా అధ్యక్షుడు ఎండి షఫీ అహ్మద్, కార్యదర్శి చిదురాల వాసు,ఉపాధ్యక్షులు బిక్కనూరి సుమన్,చింతల దేవేందర్, ఆలుగొండ రమేష్ .ఎనగందుల శంకర్ . సునర్కాని శ్యామ్. మల్లేష్. హబీబ్ ఖాన్ కొత్తగట్టు నరసింహచారి. జంపాల శ్యామ్. నాయకపు రాజు సుంకరి సంపత్ రావు, గాదె సుమన్ వివిధ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

# చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## -టీజీ ఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి



సంగారెడ్డి మే 22 : చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని టీజీ ఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధి లోని గొల్లపల్లి, కొండాపూర్ గ్రామాలలోని జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంతగా జొన్నల కు ప్రభుత్వం రూ 2699 మద్దతు ధర కల్పించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్ష పాతి అని, రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రతి ఒక్కరు తమ ధ్యాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలన్నారు. రైతులు ధాన్యం తీసుకువచ్చే సమయంలో వ్యవసాయ విస్తరణ అధికారి పంట సాగు ధృవీకరణ,పట్టా పాస్ బుక్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని రావాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 72 గంటల్లో డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయాలని సూచించారు. ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రతి కేంద్రంలో గన్ని బ్యాగులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మెన్ ప్రభు, సొసైటీ చైర్మెన్ లు శ్రీకాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు నర్సింహ రెడి, నర్సింలు, వెంకటేశం గౌడ్, జాకీర్,ప్రభుదాస్ , విఠల్ రెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యం

. జిల్లాలో వేగంగా అభివృద్ధి పనులు
. మరమగ్గాల పరిశ్రమకు ఆర్డర్ల కేటాయింపు
. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పరిధిలో జిల్లాస్థాయి సభ . వివిధ శాఖల స్టాళ్లు ఏర్పాటు
. ఇందిరమ్మ చీరలు, కళ్యాణలక్ష్మి చెక్కులు
. దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ పంపిణీ, ఉపాధి హామీకి కంపూటర్ల అందజేత








**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే -22 ( ప్రజాబలం ప్రతినిధి)**అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

99 రోజుల కార్యాచరణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో జిల్లాస్థాయి సభ జిల్లా అధికార యంత్రాంగం శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితె తదితరులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని వినిపించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు. జిల్లాలో అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పనులపై రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద మార్చి 6వ తేదీ నుంచి వివిధ శాఖల ఆద్వర్యంలో చేపట్టిన పనులు, పురోగతి, అవగాహన సదస్సులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు, కళ్యాణ లక్ష్మి చెక్కులు, దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు, ఎంపీడీఓ లకు కంప్యూటర్లు, ప్రింటర్లు అందజేశారు. చేనేత జౌళి శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, మెప్మా, వ్యవసాయ, ఉద్యానవన, మహిళా సంఘాలు, మత్స్య శాఖ తదితర శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళు ఆకట్టుకున్నాయి. వాటి సమాచారాన్ని సభకు వచ్చిన ప్రజలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ .. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయడం, చైతన్యపర్చడం, భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసే కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేసేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో 27 నెలలుగా ప్రజా పాలన సాగుతున్నదని, అన్ని వర్గాల ప్రజలకు సహాయం అందుతుందని తెలిపారు. అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో ప్కార్యక్రమాలు నిర్వహించామని, అభివృద్ధి పనుల్లో ప్రజలను భాగస్వాములు చేసేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ నిలుస్తుందని వెల్లడించారు. ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు తమిళనాడు లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు అవుతుందని, కేరళలో కూడా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. మిగితా రాష్ట్రాలు కూడా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు చేరవేస్తున్నాయని తెలిపారు. ఎస్సీల వర్గీకరణ, బీసిల జనగణన చేశామని పేర్కొన్నారు. త్వరలో అమలు చేయనున్న ఇందిరమ్మ భీమా పథకం దేశంలో, ప్రపంచంలో ఎక్కడా లేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా ఇక్కడ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న వారి అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రైతు రుణ మాఫీ చేశామని, రైతు భరోసా అందిస్తున్నామని వెల్లడించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు. కార్మిక, ధార్మిక క్షేత్రం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనులు చేస్తున్నామని స్పష్టం చేశారు. సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమకు కోటి చీరల ఉత్పత్తి ఆర్డర్ ఇచ్చామని, గతంలో కూడా ఇచ్చామని దీంతో కార్మికులకు 6 నుంచి 7 నెలల పాటు ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. మొదటి సారి చీరల ఆర్డర్ నీలి రంగు ఇచ్చామని, ఇప్పుడు ఆకు పచ్చ రంగు ఇచ్చామని తెలిపారు. వస్త్ర పరిశ్రమకు బకాయిలు చెల్లించామని గుర్తు చేశారు. రాష్ట్రం మొత్తం పంపిణి చేసే చీరలు ఇక్కడి సిద్ధం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి చీరలు మొదట స్వశక్తి సంఘాలకు ఇచ్చామని, ఇప్పుడు అందరికి ఇస్తున్నామని వెల్లడించారు. 37 వేల మంది మహిళలకు చీరలు సిరిసిల్లలో ఇస్తామని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు రూ. 150 కోట్లతో కొనసాగుతున్నాయని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శంకు స్థాపన చేశారని గుర్తు చేశారు. మరో వెయ్యి ఏండ్ల పాటు ఆలయం ఉండేలా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఊపు అందుకున్నాయని, దేశానికి రోల్ మోడల్ ఈ పథకమని పేర్కొన్నారు. సొంత ఇంటి కల నిజం చేసేందుకు రూ. 5 లక్షలు ఇస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు సొంత ఇల్లు కల నిజం చేయడంతో పాటు ఎందరికో ఉపాధి మార్గం దొరుకుతుందని తెలిపారు. త్వరలో రెండో దశలో అర్హులకు ఇస్తామని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు అయిందని, రూ. 200 కోట్లతో 20 ఎకరాల్లో నిర్మిస్తున్నామని వెల్లడించారు. నాణ్యమైన భోజనం, విద్య అందిస్తామని తెలిపారు.

కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచామని, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గానికి ఒకటి వస్తాయని, ఒక్కో స్కూల్ లో 1500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 36 వేల బెడ్స్ ఆసుపత్రుల్లో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. లో వోల్టేజి పరిష్కారానికి సబ్ స్టేషన్ల ప్రారంభించామని, నూతన వాటి నిర్మాణానికి శంకు స్థాపన చేశామని పేర్కొన్నారు. రైతులు నిర్ణీత డబ్బులు చెల్లిస్తే రైతులకు విద్యుత్ కనెక్షన్, స్తంభాలు ఇస్తారని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల వద్ద ఉన్న లూస్ వైర్లు, స్థంభాలు తొలగిస్తారని తెలిపారు. జిల్లా అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మొత్తం 99 రోజుల కార్యాచరణ కింద 10 థీమ్ లతో 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. మొదటగా గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సభలు పెట్టమని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పూర్తిలో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. వేములవాడ రాజన్న గుడి విస్తరణ, అభివృద్ధి పనులు, ప్రధాన రోడ్డు విస్తరణ, బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. జిల్లాలోని అందరి సహకారంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. రానున్న అన్ని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అల్పాహారం పథకం, కుటుంబ జీవిత బీమా, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం పథకం, దివ్యాంగ విద్యార్థులకు వాహనాలు, పంటల మార్పిడి, సేంద్రియ వ్యవసాయం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నదని తెలిపారు. ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద పోలీస్ శాఖ ఆద్వర్యంలో రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించామని తెలిపారు, దీంతో రోడ్డు ప్రమాదాలు చాలా వరకు తగ్గాయని వివరించారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించామని గుర్తు చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్, హెవీ స్పీడ్ తో వెళ్ళడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లా కేంద్రంలో డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి.. చికిత్స, కౌన్సెలింగ్ ఇస్తున్నారని వెల్లడించారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వేసవిలో పిల్లలపై తల్లితండ్రులు దృష్టి సారించాలని సూచించారు. సైబర్ క్రైమ్ జరిగినప్పుడు వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు పుల్కం రాజు, జిందం కళ, వైస్ చైర్మన్లు నరాల శేఖర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూప, రాజు, సబేరా బేగం, విజయ, ఆత్మ వేములవాడ డివిజన్ చైర్మన్ ముకుంద రెడ్డి, ఆర్డీవోలు రాజేందర్ రెడ్డి, కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ నాగేంద్రచారి, సీపీఓ శ్రీనివాసాచారి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టండి

## లీకేజీలను అరికట్టి, బడ్జెట్ లక్ష్యాలను అందుకోవాలి

మొదటి పేజీ తరువాయి

మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ' (ఆదాయ వనరుల సమీకరణ మంత్రివర్గ ఉపసంఘం) ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ కీలక భేటీకి కమిటీ సభ్యులైన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో అదనపు ఆదాయ మార్గాల అన్వేషణ, వివిధ శాఖల ప్రగతిపై మంత్రుల బృందం అధికారులతో కలిసి లోతుగా సమీక్షించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించనున్న బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా నిధుల సమీకరణ జరగాలని స్పష్టం చేశారు. బడ్జెట్ లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు లీకేజీలను పూర్తిగా అరికట్టాలని, అందుబాటులో ఉన్న అన్ని రకాల ఆదాయ వనరులను పూర్తి స్థాయిలో అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ముందస్తుగా నిర్దేశించుకున్న టైమ్ లైన్ (క్యాలెండర్) ప్రకారమే అన్ని శాఖల అధికారులు ఆదాయాన్ని పెంపొందించేందుకు శ్రమించాలని స్పష్టం చేశారు.

ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల ఉన్నతాధికారులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. అనివార్య కారణాలవల్ల ఈ సమావేశానికి రానటువంటి వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవ్వాలని ఆదేశించారు



రాష్ట్ర ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను అధికారులను ఆదేశించారు . రాష్ట్ర క్యాబినెట్ గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు.. మే 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సవరించిన (పెంచిన) భూముల మార్కెట్ విలువలు (రిజిస్ట్రేషన్ ధరలు) అమలులోకి రానున్నాయని అధికారులు ఈ సమావేశంలో మంత్రుల బృందానికి వివరించారు. దీని ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అలాగే పరిశ్రమల శాఖకు సంబంధించిన 'హిల్ట్ పాలసీ గైడ్‌లైన్స్' సిద్ధమయ్యాయని, వీటికి సంబంధించిన ఉత్తర్వులు తక్షణమే వెలువడనున్నాయని అధికారులు వెల్లడించారు.

ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (హీూడఖణ), హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎవీణూ), పరిశ్రమలు, రిజిస్ట్రేషన్లు, మైనింగ్, రెవెన్యూ, రవాణా తదితర కీలక శాఖలలో ప్రస్తుత వనరుల పురోగతి, రాబోయే రోజుల్లో సాధించాల్సిన ఆదాయ లక్ష్యాలపై మంత్రుల బృందం అధికారులకు దిశా నిర్దేశం చేసింది.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, మైన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, రెవిన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్, టీజీఐఐసీ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## వారికి రెజర్వేషన్స్ అవసరమా?

మొదటి పేజీ తరువాయి

చెందిన వర్గాలకు (క్రీమీలేయర్) రిజర్వేషన్ ప్రయోజనాలకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ చేపట్టింది.

"తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్‌లు సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్నారు. ఇలా ఒక స్థాయికి చేరుకున్న వ్యక్తులను మినహాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయి. కానీ, మీరు మాత్రం ఆ మినహాయింపుల్ని ప్రశ్నిస్తున్నారు. ఇది కూడా దృష్టిలో పెట్టుకోవాల్సిన అంశం. విద్యా, ఆర్థికంగా సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నవారు కూడా మళ్లీ తమ పిల్లలకు రిజర్వేషన్లు కోరుతున్నారు. ఇలాగే కొనసాగితే రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేము. తల్లిదండ్రులు ఉన్నత స్థాయికి చేరిన తర్వాత పిల్లల పరిస్థితి కూడా మారిపోతుంది. రిజర్వేషన్ల అమలులో సమతుల్యత అవసరం" అని ఆ పిటిషన్ విచారణలో భాగంగా జస్టిస్ నాగరత్న అన్నారు. రిజర్వేషన్ల ద్వారా లబ్ధి పొంది సామాజిక, ఆర్థిక సాధికారిత తర్వాత తమ కుటుంబంలోని తర్వాతి తరానికి అదే రిజర్వేషన్ పొందే విషయంలో ఎవరికి వారుపునఃపరిశీలించుకోవాలని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. విద్యార్థుల తల్లిదండ్రులు మంచి ఆదాయాలతో మంచి ఉద్యోగాల్లో ఉంటే, పిల్లలకు రిజర్వేషన్ నుంచి మినహాయింపు ఇవ్వాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

అటు పిటిషనర్ తరపున హాజరైన న్యాయవాది రత్నూ ప్రభుత్వ ఉద్యోగుల్లో క్రీమీ లేయర్‌ను గుర్తించడానికి జీతం, ఆదాయం నిర్ణయాత్మక ప్రమాణం కాదన్నారు. క్రీమీ లేయర్ మినహాయింపు కేవలం వారి జీతం, ఆదాయంపై కాకుండా, తల్లిదండ్రుల హోదాపై లేదా సర్వీసులకు చెందినవారా అనే దానిపై ఆధారపడి ఉంటుందని రత్నూ వాదించారు. ఒకవేళ జీతాన్ని ఏకైక ప్రమాణంగా పరిగణిస్తే డ్రైవర్లు, ప్యూన్లు, క్లర్కులు, ఇతర తక్కువ స్థాయి ప్రభుత్వ ఉద్యోగులు కూడా రిజర్వేషన్ ప్రయోజనాల నుంచి మినహాయింపునకు గురవుతున్నారని అన్నారు.

# అటాక్ మోడ్ లోకి వైసీపీ...

విజయవాడ, మే 22, ఏపీ పొలిటికల్ గేమే సెపరేట్. ఏ చిన్న అంశాన్ని అయినా రాజకీయ అస్త్రంగా వాడుకునేందుకు అటు కూటమి..ఇటు వైసీపీ ఏ మాత్రం వెనక్కి తగ్గట్లేదు. గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి అడపాదడపా పార్టీ యాక్టివిటీ, నేతల ప్రెస్‌మీట్లు తప్ప..వైసీపీ దూకుడుగా సర్కార్ మీద అటాక్ చేసింది లేదు. అయినా మీటింగ్ ఏదైనా, సమావేశం మరేదైనా ఫ్యాన్ పార్టీని టార్గెట్ చేస్తూనే ఉన్నారు టీడీపీ నేతలు. మొన్నటివరకు మావిగన్ రచ్చ..అంతకముందు నకిలీ మద్యం అరెస్టులు, దాడులతో వైసీపీని కార్నర్ చేశారు. ఆ తర్వాత వైఎస్ మరణం అంటూ జగన్‌ను టార్గెట్ చేసి బొత్సను ఇరకాటంలో పెట్టేలా పొలిటికల్ గేమ్‌కు తెరదీశారు. లేటెస్ట్‌గా వైసీపీని గొడ్డలి పార్టీ అంటూ పిలవడం స్టార్ట్ చేశారు.సీఎం చంద్రబాబు, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి లోకేశ్ సహా టీడీపీ నేతలంతా వైసీపీని గొడ్డలి పార్టీ అంటూ ప్రస్తావిస్తున్నారు. ఈ ప్రచారం కాస్త గ్రామ స్థాయి వరకు చేరి.. కింది స్థాయి టీడీపీ నేతలు కూడా ఫ్యాన్ పార్టీని గొడ్డలి పార్టీగా పిలుచుకునే పరిస్థితి ఏర్పడిందంటున్నారు. టీడీపీ చేస్తున్న పొలిటికల్ టీజింగ్‌కు..వైసీపీ నుంచి సరైన కౌంటర్లు పడటం లేదన్న టాక్ ఉంది. మాజీమంత్రులు పేర్నినాని, కాకాణి గోవర్ధన్‌రెడ్డి లాంటి వారు రియాక్ట్ అయినా..వారి వాదన బలంగా ప్రజల్లోకి వెళ్లలేదన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. చంద్రబాబు నుంచి సాధారణ కార్యకర్త వరకూ గొడ్డలి పార్టీ అంటూ వైసీపీకి నామకరణం చేసి మరీ పేరుని ఫిక్స్ చేయడంతో ఫ్యాన్ పార్టీకి బానే డ్యామేజ్ అవుతుందన్న గుసగుసలు మొదలయ్యాయి.ఏడేళ్ల క్రితం 2019 ఎన్నికల ముందు జరిగిన వివేకానందరెడ్డి హత్యను ఉదహరిస్తూ..గొడ్డలితో వేటు వేసి చంపేశారని..తన మీద తోసేసే ప్రయత్నం చేశారని పదేపదే బహిరంగ సభలలో చంద్రబాబు చెబుతూ వస్తున్నారు. వైసీపీ వారే ఆ హత్య చేసి తనని లాగాలని చూశారని విమర్శిస్తూ గొడ్డలి పార్టీ అని పేరు పెట్టారు. ఇక మంత్రులు, నాయకులు అంతా కూడా గొడ్డలి పార్టీ అంటూ వైసీపీపై బిగ్ సౌండ్ చేస్తున్నారు. ఈ విమర్శలకు స్ట్రాంగ్ ఆన్సర్ చెప్పలేక వైసీపీ తన మీద పడిన ఆ పేరుని తుడుచుకోలేక సతమతం అవుతోందన్నది ఓపెన్ సీక్రెట్. ఒక విధంగా చూస్తే వైసీపీ డిఫెన్స్‌లో పడిందన్న టాక్ వినిపిస్తోంది. అధికార టీడీపీ చేసే విమర్శలకు వివరణ ఇస్తున్నా..అగ్రెసివ్ మోడ్‌లో అటాక్ చేయలేకపోతోంది. దాంతో గొడ్డలి పార్టీ అంటూ టీడీపీ చేస్తున్న ప్రచారం జనంలో నలుగుతోంది. అది కాస్త ఎంతదాకా వెళ్తోంది అన్నదే వైసీపీలో చర్చగా ఉంది. అయితే నేరుగా జగనే..కౌంటర్ ప్లాన్ చేశారని..అందుకే మీడియా ముందుకొచ్చి మరీ గొడ్డలి పార్టీ అంటూ టీడీపీ పెట్టిన పేరుకు రివర్స్ అటాక్ చేశారని అంటున్నారుఎవరిది గొడ్డలి పార్టీ అంటూ టీడీపీపై రివర్స్ అటాక్ చేశారు జగన్. ఎవరిది గన్ కల్చర్..ఎవరివి హత్యా రాజకీయాలు అంటూ ప్రశ్నించారు. తమ కుటుంబంలో ముగ్గురు బలైపోయారు..తాము బాధితులం..బలైపోయింది కూడా తామేనని చెప్పుకొచ్చారు. తన తాత రాజారెడ్డిని చంపింది టీడీపీ వాళ్లు కాదా.? అప్పుడు చంద్రబాబు సీఎంగా లేరా అంటూ క్వశ్చన్ చేశారు. వైఎస్‌ఆర్‌ను పులివెందులకే పరిమితం చేయాలనే రాజకీయ కోణంతో తన తాతను హత్య చేశారని ఆరోపించారు. నిందితులను హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో దాచిపెట్టి కాపాడలేదా అంటూ ప్రశ్నించారు. తన నాన్నను అసెంబ్లీకి ఎలా వస్తావో చూస్తానని చంద్రబాబు అన్నారని..అలా అన్న రెండు రోజులకు హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్‌ఆర్ చనిపోయారన్నారు జగన్.వివేకా హత్య జరిగినప్పుడు చంద్రబాబు అధికారంలో ఉన్నారని గుర్తు చేశారు.

బాలకృష్ణ ఇంట్లో గన్ ఫైరింగ్ ఘటనను ప్రస్తావించారు జగన్. హరికృష్ణ యాక్సిడెంట్‌లో చనిపోతే..చంద్రబాబు పరామర్శకు పోయి కేటీఆర్‌తో పొత్తులపై మాట్లాలేదా? ఎన్టీఆర్ చావుకు చంద్రబాబు కారణం కాదా.? అంటూ ఎకరవు పెట్టారు. వంగవీటి రంగాను దారుణంగా నరికి చంపినప్పుడు చంద్రబాబు సీఎంగా ఉన్నారన్న విషయం మర్చిపోవద్దన్నారు. రంగా హత్యలో చంద్రబాబు పాత్రపై హరిరామజోగయ్య తన పుస్తకంలో రాసుకున్నారని చెప్పారు. చంద్రబాబు కుట్రలపై తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరావు పుస్తకంలో వివరంగా రాశారన్నారు. తాను మంచివాడిని కాబట్టే తన తాతను చంపిన వాళ్లు ప్రశాంతంగా బతుకుతున్నారన్నారు జగన్. అయితే జగన్ ఇన్ని విషయాలను ప్రస్తావించినా ..గొడ్డలి పార్టీ అనే పేరు జనంలో నుంచి పోయేదెట్లా అనే చర్చ అయితే కొనసాగుతోంది

## కోనేటి కాల్వ వీధిలో యువకుడిపై ఇద్దరు వ్యక్తులు దాడి.



ప్రొద్దుటూరు.... కోనేటి కాల్వ వీధిలో షేక్ అఫ్జల్ అనే యువకుడిపై అదే వీధికి చెందిన యూసుఫ్ మరియు హుస్సేన్ లు సిమెంటు ఇటుకలతో తలపై కొట్టడం వలన రక్త గాయాలు అయినవి. అఫ్జల్ పిన్ని కుమారుడిని యూసఫ్ అనే వ్యక్తి తన ఇంటి వద్ద చిన్న పని ఉందని బలవంతంగా పిలుచుకొని పోయినాడు అని, అంతట అఫ్జల్ యొక్క కుటుంబ సభ్యులు ఆ పిల్లవాడి ఆచూకీ కోసం వెతకగా యూసుఫ్ పీల్చుకొని పోయినాడు అని తెలిసి అతన్ని ఎందుకు పిల్లవాణ్ణి పిలుచుకెళ్ళావని అడిగినందుకు యూసుఫ్ మరి అతని సోదరుడు హుస్సేన్ ఇద్దరు దాడి చేసి అఫ్జల్ ను గాయపరచడమైనది. దీనికి సంబంధించి ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఎస్సై మధుసూదన్ రెడ్డి కేసు నమోదు చేసి ఆ ఇద్దరు దాడి చేసిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో 30 గొర్రెలు మృతి



మార్కాపురం జిల్లా బేస్తవారిపేట మండలం మోక్షగుండంలో గురువారం అర్ధరాత్రి సమయంలో జాతీయ రహదారిని దాటుతున్న గొర్రెల గుంపుపైకి ఓ ప్రైవేట్ బస్సు దూసుకువెళ్లింది. ఈ ఘటనలో 30 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ప్రమాదంతో రైతు దాదాపు రూ. 2 లక్షల మేర ఆర్థికంగా నష్టపోయినట్లు వాపోయాడు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

## రేవంత్, బండి సంజయ్
## ఇద్దరూ తోడు దొంగలే.. కేటీఆర్

హైదరాబాద్ ఒక మైనర్ బాలికపై ఘోరమైన అఘాయిత్యం జరిగితే.. కంప్లైంట్ తీసుకోవడానికి కూడా నిరాకరించిన ఈ రాష్ట్ర హోంమంత్రి (ముఖ్యమంత్రి) రేవంత్ రెడ్డికి అసలు బుర్ర ఉందా అని బీఆరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. శుక్రవారం నాడు అయన మీడియాతో మాట్లాడారు. ఒక పోక్సో నిందితుడిని పట్టుకోవాల్సింది పోయి.. 9 రోజులు రాచమర్యాదలు చేసి కాపాడిన వెధవలు ఎవరు? రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఇద్దరూ తోడుదొంగల మాదిరిగా మారి కేసును పక్కదారి పట్టించాలని చూస్తున్నారని అన్నారు.

హైకోర్టు బెయిల్ నిరాకరించడంతో, దిక్కులేక చివరకు నిందితుడు లొంగిపోవాల్సి వచ్చింది. ఇప్పుడు మీ ఇద్దరి డ్రామాలు, అరెస్ట్ నాటకాలు ఎవరూ నమ్మరు. ఈ రాష్ట్రంలో ఆడబిడ్డలందరూ మీ మొహం మీద ఉమ్ముతున్నారు. ఈ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వానికి, తోడుదొంగల రాజకీయాలకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు.

# ఒక సీఎం రాయిని పాతారు.. ఒక సీఎం మొక్కలు నాటారు..

**అంతకుమించి పాలమూరు ప్రాజెక్టుకు కాంగ్రెస్ చేసింది ఏమిటి..**
**కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్నది మీ ప్రభుత్వమే కదా..**
**కెసిఆర్ వచ్చాకే ఐదు జలాశయాలు పూర్తి చేశారు..**
**ఒక్క లక్ష్మీదేవిపల్లి మాత్రమే పెండింగ్..**
**మమ్మల్ని విమర్శించడం కాదు.. దమ్ముంటే లక్ష్మీదేవి పల్లి పూర్తి చేయండి..**
**కాంగ్రెస్ కు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సవాల్**

దేశంలో 80 ఏళ్ల పాలన వ్యవస్థలో అత్యధిక శాతం కాంగ్రెస్ పార్టీ ఉంది.. తెలుగుదేశం పార్టీ కూడా ఇక్కడ అధికారం చలాయించింది.. కానీ ఏ ప్రభుత్వ హయాంలో కూడా పాలమూరు ప్రాజెక్టు ముందడుగు వేయలేదు.. కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే ఆ ప్రాజెక్టుకు రూపాన్ని ఇచ్చారు..

ఐదు జలాశయాలను పూర్తి చేశారు.. విమర్శలు మాని మీకు దమ్ముంటే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను వెంటనే పూర్తి చేయండి.. అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి తెలంగాణ భవన్లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ కరువు కోరల్లో చిక్కుకున్న పాలమూరు జిల్లాలో వర్షాలు లేక, వ్యవసాయం సక్రమంగా సాగక రైతులు రాష్ట్రాన్ని దాటి వలస కూలీలుగా వెళ్ళిపోతుంటే చూడలేక అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా ఐదు లిఫ్టులను విజయవంతంగా పూర్తి చేశారని, ఒక లక్ష్మీదేవి పల్లి మాత్రమే మిగిలిపోయిందని, బీఆర్ఎస్ అధికారంలో ఉండి ఉంటే అది కూడా పూర్తయ్యేదని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి శిలాఫలకం వేస్తే, తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మొక్కలు నాటి వెళ్లారు తప్ప ప్రాజెక్టు ఘోష పట్టించుకోలేదని అన్నారు. బిజెపికి ముందు కేంద్రంలో , బీఆర్ఎస్ కు ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని, మరి ఆ సమయంలో పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇప్పించలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు తమ ప్రభుత్వ హయాంలో కూడా మంత్రిగా ఉన్నారని, అప్పటి పరిస్థితులు అన్నీ దగ్గరుండి చూసి కూడా ఇప్పుడు ఇలా మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు.

ఇప్పుడు జిల్లా మంత్రి, జిల్లా సీఎం కూడా ఉన్నందున పాలమూరు ప్రాజెక్టును తేలికగా పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని వివాదాలు, విమర్శించడానికి ఎత్తైన ప్రాంతంలో ఉండి అందరికీ ప్రయోజనకరంగా మారే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయాలని హితువు పలికారు

# తెలుగు రాష్ట్రాల్లో మంత్రి వర్గ విస్తరణం

హైదరాబాద్, మే 22 మంత్రి వర్గ విస్తరణ, ప్రక్షాళన..ఈ ఊహాగానాలు..సెంట్రల్ టు స్టేట్ వరకు పొలిటికల్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి. తెలంగాణ క్యాబినెట్ విస్తరణపై ఎప్పటికప్పుడు కొత్త అప్ డేట్ వస్తూనే ఉంది. చివరకు ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ముహూర్తం ఫిక్స్ చేశారని..జూన్ ఫస్ట్ వీక్‌లో క్యాబినెట్ షఫ్లింగ్, ఎక్స్‌ప్యాన్షన్ ఉంటుందని బలమైన టాక్ వినిపిస్తోంది. సేమ్ టైమ్ అటు సెంట్రల్ క్యాబినెట్ షఫ్లింగ్ కూడా పక్కా అంటున్నారు. దీంతో ఇటు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలకు..కేంద్రంలో పవర్‌లో ఉన్న బీజేపీ నేతలకు కుర్చీ టెన్షన్ పట్టుకుందట.రెండు పార్టీలలో ఇదే అంశంపై చర్చ జరుగుతోంది. ఇంతలోనే గురువారం కేంద్ర క్యాబినెట్ భేటీ జరిగింది. ఇక 23న తెలంగాణ మంత్రివర్గ సమావేశం ఉన్న నేపథ్యంలో ఇదే వారికి చివరి సమావేశం అవుతుందనే టాక్ వినిపిస్తోంది. కేంద్ర క్యాబినెట్‌లో ఉస్టింగ్ ఎవరికి? కొత్తగా ఛాన్స్ దక్కేదెవరికి? తెలంగాణ క్యాబినెట్ ప్రక్షాళనలో పదవి పోయేదెవరిది? అమాత్య యోగం ఎవరిని వరించబోతోందనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.తెలంగాణ మంత్రివర్గ ప్రక్షాళనలో భాగంగా పలువురు మంత్రులకు ఉద్వాసన తప్పదనే టాక్ ఎప్పటినుంచో వినిపిస్తోంది. మరికొందరి శాఖల మార్పులు ఉంటాయనే చర్చ ఉంది. సామాజిక సమీకరణాల ఆధారంగా..పనితీరు ఆధారంగా ఇద్దరు, ముగ్గురు మంత్రులను పక్కన పెట్టే అవకాశాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలను రీప్లేస్ చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇక క్యాబినెట్‌లో ఇప్పటికే ఖాళీగా ఉన్న రెండు బెర్తులను కూడా భర్తీ చేసే ఛాన్స్ ఉందట. మొత్తంగా ఐదు మంత్రి పదవుల భర్తీ జరగనుందనేది కాంగ్రెస్ నేతల అంచనా. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆది శ్రీనివాస్, రామచంద్రునాయక్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు బీర్ల అయిలయ్య, సుదర్శన్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, విజయశాంతి పేర్లు మంత్రివర్గ రేసులో బలంగా వినిపిస్తున్నాయి.ఇక కేంద్ర క్యాబినెట్‌లో తెలంగాణ నుంచి క్యాబినెట్ ర్యాంక్‌తో జి.కిషన్ రెడ్డి, సహాయశాఖ మంత్రిగా బండి సంజయ్ ఉన్నారు. జాతీయ ప్రయోజనాలు.. రాష్ట్రంలోని పార్టీ అవసరాలను దృష్టిలో పెట్టుకొని కేంద్రమంత్రి వర్గంలో మార్పులు, చేర్పులు చేస్తారనే టాక్ బలంగా వినిపిస్తోంది. కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ని పార్టీకి పని చేసేలా చేసి.. వారి స్థానాల్లో కొత్త వారికి అవకాశాలు ఇస్తారని కమలం పార్టీలో జోరుగా చర్చ నడుస్తోంది. అయితే కిషన్‌రెడ్డి, సంజయ్‌ని తప్పిస్తే..వారి స్థానంలో..అదే సామాజికవర్గానికి చెందిన నేతలకు చోటు కల్పిస్తారని అంటున్నారు. కిషన్ రెడ్డి ప్లేస్‌లో డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డిల పేర్లు బలంగా విన్పిస్తున్నాయి.కిషన్ రెడ్డి బెర్తుకు ఢోకా ఉండకపోవచ్చని..ఆ మేరకు ఆయనకు క్లారిటీ ఇచ్చారనే టాక్ కూడా నడుస్తోంది.

ఇక బండి సంజయ్ ప్లేస్‌లో ధర్మపురి అరవింద్ లేదా ఈటల రాజేందర్‌కు ఛాన్స్ దక్కొచ్చన్న ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కకపోవడంతో..తనకు కేంద్రమంత్రి పదవి ఇస్తారని ఈటల బలంగా నమ్ముతున్నారట. ఏదేమైనా..గురువారం జరిగిన కేంద్ర క్యాబినెట్ భేటీ..23న జరిగే రాష్ట్రమంత్రి వర్గ సమావేశం..ఎవరెవరికి ఆఖరి క్యాబినెట్ భేటీ కాబోతోందో చూడాలి.

## మోడీ దెబ్బకు పార్లే మెలోడీ ఎక్కడికో వెళ్లిపోయింది..

హైదరాబాద్, మే 22 అప్పట్లో నరేంద్ర మోడీ అండమాన్ నికోబార్ ఐలాండ్స్ కి వెళ్లారు. దేశ ప్రజలకు ఒక పిలుపునిచ్చారు.. విహారయాత్రలకు విదేశాలకు వెళ్లకూడదని.. మనదేశంలో ఉన్న ఇటువంటి ప్రాంతాలను సందర్శించాలని.. అప్పుడు పర్యాటకంగా దేశానికి ఆదాయం లభిస్తుందని.. స్థానికంగా ఉన్న వ్యక్తులకు ఉపాధి కలుగుతుందని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ఆ మాట చెప్పడమే ఆలస్యం.. ఒక్కసారిగా అండమాన్ నికోబార్ ఐలాండ్స్ కు పర్యాటకులు పెరిగిపోయారు. ఇదే సమయంలో మాల్దీవులు ప్రాంతానికి వెళ్లే పర్యటకుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. చివరికి ఆ దేశంలో ఆర్థికంగా సమస్యలు, రాజకీయంగా ఇబ్బందులు ఏర్పడ్డాయి. చివరికి మాల్దీవులు ఆర్థికంగా దివాలా తీసే పరిస్థితి ఏర్పడింది.ఇప్పుడు నరేంద్ర మోడీ మరో సంచలనానికి నాంది పలికారు. ఇటలీలో ప్రకటించిన నరేంద్ర మోడీ.. ఆ దేశ ప్రధాని జార్జియా మెలోని కి అపురూపమైన కానుక ఇచ్చారు. ఆ కానుక పేరు మెలోడీ చాక్లెట్లు. దీంతో మెలోడీ చాక్లెట్లు మీడియాలో.. సోషల్ మీడియాలో విపరీతమైన సర్కులేషన్ లో ఉంది. మెలోని, మోడీ కలిసి మెలోడీ చాక్లెట్లను ఇచ్చుకుంటూ ఫోటోలకు ఫోజులిచ్చారు. దీంతో మెలోడీ బ్రాండ్ విలువ పెరిగిపోయింది.సాధారణంగా మెలోడీ చాక్లెట్లను పార్లే కంపెనీ తయారుచేస్తోందని అందరూ అనుకుంటున్నారు. ఈ చాక్లెట్లకు పార్లే కంపెనీకి ఎటువంటి సంబంధం లేదు. పైగా ఈ కంపెనీ స్టాక్ మార్కెట్లో మెలోడీ చాక్లెట్లను తయారుచేసే పార్లే ప్రొడక్ట్స్ లిస్ట్ అవలేదు. మోడీ స్వయంగా మెలోనికి మెలోడీ చాక్లెట్లు ఇవ్వడంతో ఒక్కసారిగా ఆ బ్రాండ్ విలువ పెరిగిపోయింది. అయితే చాలామంది పార్లే ఇండస్ట్రీస్ మెలోడీ చాక్లెట్ తయారు చేస్తోందని అనుకున్నారు. కానీ ఆ సంస్థ(న్ఫ్రాస్ట్రక్చర్, రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ విభాగంలో కార్యకలాపాలు సాగిస్తోంది. ఈ కంపెనీ బిఎస్ఈ లో లిస్ట్ అయింది. ఇటీవల పునరుత్పాదక విభాగంలో కూడా ఈ కంపెనీ అడుగుపెట్టింది. వరుసగా రెండు రోజులపాటు పార్లే కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్ అందుకున్నాయి. అయితే ఈ కంపెనీ చరిత్రను ఒకసారి పరిశీలిస్తే.. స్టాక్స్ కొంతకాలంగా ఒడిదుడుకులకు గురవుతున్నాయి.. అయితే ఈ సంస్థ షేర్ ముఖ విలువ గత మూడు నెలల్లో 35% తగ్గింది. ఇక ఏడాది ప్రారంభంలో అయితే 41% తగ్గిపోయింది.నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన తర్వాత ఈ కంపెనీ షేర్ విలువ పెరిగిపోయింది. అయితే కొంతకాలంగా నష్టాలు కలవరపెడుతున్న నేపథ్యంలో ఈ కంపెనీ తేరుకుంది. అప్పర్ సర్క్యూట్ ఇంకా కొద్దిరోజులపాటు సాగితే కంపెనీ కష్టాలు మొత్తం తీరుతాయని.. అయితే ఇప్పటికే మీడియాలో అసలు విషయం తెలియడంతో మదుపరులు ఆ నిర్ణయం తీసుకోకపోవచ్చు అని తెలుస్తోంది.

## హోం మంత్రి అనిత ఇలాకాలో దారుణం

అనకాపల్లి హోం మంత్రి అనిత ఇలాకాలో దళిత మైనర్ బాలికపై అత్యాచారం జరిగింది. 7వ తరగతి చదువుతున్న మైనర్ బాలిక (11)ను కాళ్ళు, చేతులు కట్టేసి అత్యాచారం చేసారు. నిందితులు చిన్నబ్బాయి, జోగి రాజుపై పాయకరావుపేట పీఎస్లో పోక్సో కేసు నమోదు అయింది. 17వ తేదీన ఘటన జరిగింది. .. విషయం ఎవరికైనా చెబితే బాధితురాలిని చంపేస్తామని బెదిరింపులకు గురిచేసారు. బాధిత బాలిక తల్లి ఈనెల 20వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# అనలిస్ట్ లు మితిమీరుతున్నారా...

గుంటూరు, మే 22,ఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మరో మంత్రి నాదెండ్ల మనోహర్ కలిశారు. రాజకీయ పరమైన అంశాలు.. అభివృద్ధి పరమైన అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయి. సుమారు 25 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జరిగింది ఒకటైతే.. బయటికి వచ్చింది మరొకటి. ముఖ్యంగా ప్రముఖ విశ్లేషకుడు ప్రొఫెసర్ నాగేశ్వర్ వీరి భేటీ పై తనదైన వ్యాఖ్యానం చేశారు.జగన్మోహన్ రెడ్డిని అరెస్ట్ చేయాలని పవన్ కళ్యాణ్ ప్రతిపాదించినట్టు.. దానికి అమిత్ షా ఒప్పుకోన్నట్టు.. పైగా జగన్మోహన్ రెడ్డిని లాంగ్ టర్మ్ పొలిటికల్ ఫ్రెండ్ అని అమిత్ షా వ్యాఖ్యానించినట్టు నాగేశ్వర్ చెప్పుకొచ్చారు.. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలను వైసిపి విపరీతంగా ప్రచారం చేయడం మొదలుపెట్టింది. నిన్నటి నుంచి అటు మీడియాలో.. ఇటు సోషల్ మీడియాలో దీని గురించి విపరీతమైన చర్చలు నడుపుతోంది.. జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో సింపతిని కలగజేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అంతేకాదు నిన్న నాగేశ్వర్ వ్యాఖ్యలు చేయడం.. ఈరోజు జగన్ విలేకరుల సమావేశంలో మాట్లాడటం.. పైగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానికి మందు కొద్దిరోజుల క్రితం చంద్రబాబు ఆగ్రహంగా మాట్లాడారని.. ఆ తర్వాత వైఎస్ కన్నుమూశారని.. జగన్ మాట్లాడారు.. దీంతో ఏపీ రాజకీయాలలో ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి..నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో జనసేన నాయకులు సోషల్ మీడియాలో.. మీడియాలో తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేస్తున్నారు.. ప్రొఫెసర్ నాగేశ్వర్ అమ్ముడుపోయారని.. ఊహాజనితమైన విషయాలను చెబుతున్నారని.. తద్వారా ప్రజలలో అశాంతి కలిగించేందుకు కుట్ర పన్నుతున్నారని జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే నాగేశ్వర్, ఆయన మాట్లాడిన మాటలను టెలికాస్ట్ చేసిన ఛానల్ మీద పోలీసులకు జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. కాకినాడ జిల్లాలోని ఇంద్ర పాలెం పోలీస్ స్టేషన్లో జనసేన కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ మీద చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని నాగేశ్వర్ కు సూచించారు. మరోవైపు నాగేశ్వర్ మీద ఫిర్యాదు దాఖలైన నేపథ్యంలో.. పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది..నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యల పట్ల అన్ని వర్గాల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతుంది. ఎందుకంటే రాజకీయంగా జరిగిన భేటీలో చర్చకు రాని విషయాలను ప్రస్తావించడం నాగేశ్వర్ లాంటి వ్యక్తులకు సరికాదని జనసేన నాయకులు అంటున్నారు.. మరోవైపు కూటమి ప్రభుత్వం నాగేశ్వర్ పై చర్యలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అంతేకాదు టిడిపి సోషల్ మీడియా కూడా నాగేశ్వర్ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేసింది.. నాగేశ్వర్ వైసీపీ కండువా కప్పుకున్న ఫోటోలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సృష్టించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.. దీంతో నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యల వివాదం మరో మలుపుతీసుకుంది. అయితే ఇది ఎక్కడదాకా వెళ్తుందో చూడాల్సి ఉంది.

# కాక్రోచ్ జనతా పార్టీ ఫాలోవర్స్ ...పాకిస్తానే టాప్

న్యూఢిల్లీ, మే 22, (న్యూస్ పల్స్) ఒక పార్టీ అధికారంలోకి రావాలంటే జనాలు ఓట్లు వేయాలి.. ప్రత్యర్థి పార్టీకి మించి ఓట్లు వస్తేనే అధికారాన్ని దక్కించుకోవడానికి సాధ్యమవుతుంది. అలాకాకుండా కేవలం సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను చూసి అధికారంలోకి వస్తామనుకుంటే అంతకు మించిన భ్రమ ఇంకొకటి ఉండదు. సోషల్ మీడియా ప్రామాణికమైతే ఇన్స్టాగ్రామ్ లో విరాట్ కోహ్లీకి 100 మిలియన్లకు పైగా ఫాలోవర్స్ ఉన్నారు. అలాంటప్పుడు ఆయన మన దేశానికి ప్రధానమంత్రి కావాలి కదా..కొంతమంది ఏదో ఆగ్రహంలో పెట్టిన కాక్రోచ్ జనతా పార్టీ.. ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఏకంగా బిజెపి పార్టీకి మించిన ఫాలోవర్స్ ను సంపాదించుకొని కలకలం రేపుతుంది. దీనిని చాలామంది జనరేషన్ జెడ్ తరంలో రగిలిన ఉద్యమం అని పిలుస్తున్నారు. ఇది సార్వత్రిక ఎన్నికల్లో పెను మార్పుకు నాంది పలుకుతుందని జోస్యం చెబుతున్నారు. సాధారణంగా ఇటువంటి సంచలన విషయాలు తెరపైకి వచ్చినప్పుడు.. కొంతమంది స్వయం ప్రకటిత మేధావులు రకరకాలు వ్యాఖ్యలు చేస్తూ ఉంటారు. ఇలాంటివారు కొద్ది రోజులు మీడియాలో హల్చల్ చేస్తారు. ఆ తర్వాత జనం మర్చిపోతారు.మనదేశంలో ప్రజాస్వామ్యానికి ఒక విలువ ఉంది. దానికంటూ బలమైన నిర్మాణం ఉంది. అధికారంలో ఉన్న పార్టీ తప్పు చేస్తే.. ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి అధికారాన్ని కట్టబెడతారు. ఒకవేళ రెండు పార్టీలు ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకోకపోతే.. మూడో పార్టీకి అధికారాన్ని దక్కేలా చేస్తారు. అంతేతప్ప సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ఆధారంగా అధికారాన్ని కట్టబెట్టరు.. తాత్కాలిక ఆవేశాలు వేరు.. దీర్ఘకాలిక ప్రణాళికలు వేరు. రెండు కూడా ఒకే విధంగా ఎప్పుడూ ఉండవు. ఇక కాక్రోచ్ జనతా పార్టీ విషయంలో పాకిస్తాన్ హస్తము ఉందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది.. ఎప్పుడైతే ఈ పార్టీకి ఇన్స్టాగ్రామ్ లో విపరీతమైన ఫాలోవర్స్ నమోదయ్యారో.. అప్పుడే కొంతమంది దీని వెనక ఏదో జరుగుతోందని అనుకున్నారు. దానికి తగ్గట్టుగానే పరిశోధన మొదలుపెట్టారు. చివరికి అసలు నిజాన్ని బయటపెట్టారు.కాక్రోచ్ జనతా పార్టీ ని అనుసరిస్తున్న ఫాలోవర్స్ లో పాకిస్తాన్ నుంచి 49 శాతం, అమెరికా నుంచి 14 శాతం, బంగ్లాదేశ్ నుంచి 14%, ఇండియా నుంచి తొమ్మిది శాతం, యూకే, ఆస్ట్రేలియా, సౌదీ అరేబియా, ఇతరులు మూడు శాతం, యూఏఈ నుంచి రెండు శాతం అనుసరిస్తున్నారు.

దీని వెనక కుట్ర కోణం ఉందని.. అందువల్లే ఓవర్ నైట్ లో కాక్రోచ్ జనతా పార్టీకి ఈ స్థాయిలో ఫాలోవర్స్ ఉన్నారని సోషల్ మీడియాలో బిజెపి అనుకూల వ్యక్తులు వ్యాఖ్యానిస్తున్నారు.

# 60 ఏళ్ల తర్వాత తమిళ సర్కార్ లో కాంగ్రెస్ మంత్రులు

చెన్నై, మే 22, (న్యూస్ పల్స్) తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం.. 60 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కేబినెట్‌లోకి వచ్చింది. ఆరు దశాబ్దాల నుంచి నెలకొన్న నిరీక్షణ ఇప్పట్లో సాధ్యమవుతుంది అని కాంగ్రెస్ కూడా అనుకోలేదు. ఇన్నాళ్లు అధికారంలో ఉన్న పార్టీతో మిత్రపక్షంగా ఉన్నా కూడా కేబినెట్‌లో చోటు దక్కని కాంగ్రెస్ కు ఇప్పుడు అనూహ్యంగా మంత్రివర్గంలో చోటు దక్కింది. ఇంతకీ అంత సుదీర్ఘమైన గ్యాప్ ఎందుకొచ్చింది..? తమిళనాడులో అంతకుముందు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెస్ చాలా కాలం ప్రభుత్వాలు ఏర్పాటు చేసి పాలించింది. 1967లో ద్రవిడ వాద సిద్ధాంతాలతో ఏర్పాటైన డీఎంకే పార్టీ అధికారంలోకి వచ్చింది. అప్పటినుంచి కాంగ్రెస్ ఇప్పటివరకు ఒక్కసారి కూడా అధికారంలోకి వచ్చే పరిస్థితి కాదు కదా సొంతంగా పోటీ చేసే సాహసం కూడా చేయలేని పరిస్థితి. అయితే డీఎంకే తో కలిసి సుదీర్ఘకాలం మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేకసార్లు అధికారంలో డీఎంకే కూటమి ఉన్న కూడా మంత్రివర్గంలో పనిచేసే అవకాశం దక్కలేదు. దాదాపు 59 సంవత్సరాల పాటు ఇటు డీఎంకే కాకపోతే అన్నాడీఎంకేతో మిత్రపక్షంగా మెలిగిన తమిళనాడులో కాంగ్రెస్ కు ప్రభుత్వంలో భాగస్వామ్యం మాత్రం దక్కలేదు.ఆరు దశాబ్దాలలో డీఎంకేతోనే కాంగ్రెస్ పార్టీ ఎక్కువ రోజులు ప్రయాణం చేసింది. కేంద్రంలో కాంగ్రెస్ మిత్రపక్షంగా ఉన్న డీఎంకే కేంద్ర మంత్రివర్గంలో మాత్రం పదవులు తీసుకుంది. కానీ రాష్ట్రానికి వచ్చేసరికి మాత్రం మంత్రివర్గంలో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వలేదు. మిత్రపక్షంగా మిగిలిపోయిన కాంగ్రెస్ పార్టీ ద్రవిడ పార్టీలను గట్టిగా మంత్రి పదవులు అడిగే సాహసం కూడా చేయలేకపోయింది. విజయ్ పార్టీ స్థాపించాక కాంగ్రెస్ పార్టీకి అలాగే తమిళ పార్టీలకు ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. తనతో కలిసి వచ్చే పార్టీలకు అధికార భాగస్వామి కల్పిస్తామని క్యాబినెట్లో మంత్రి పదవులు ఇస్తామని ఆఫర్ చేశారు.అయితే తమిళ పార్టీలు విజయ్ ఆఫర్ ను సీరియస్ గా తీసుకోలేదు. కాంగ్రెస్ పార్టీ మాత్రం విజయ ఆఫర్ కు అట్రాక్ట్ అయింది. ఎన్నికలకు ముందే విజయ్ పొత్తు కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రయత్నాలు చేసింది. కాంగ్రెస్ అధిష్టానంతో కూడా చర్చలు జరిపిన అప్పట్లో అది సాధ్యపడలేదు. ఎన్నికల ఫలితాల తర్వాత నంబర్ గేమ్ లో భాగంగా కాంగ్రెస్ అవసరం ఏర్పడడంతో మంత్రివర్గంలో చోటు కల్పిస్తామన్న ముందే విజయ్ ఇచ్చిన ఆఫర్ ఈ విధంగా కలిసి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు గెలుపొందగా వారిలో ఇద్దరికీ మంత్రివర్గంలో అధిష్టానం ఆకాశం కల్పించింది. రాజేష్ కుమార్, పి విశ్వనాథన్ లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.. దీంతో 59 ఏళ్ల తర్వాత అది కూడా విజయ్ ఇచ్చిన అవకాశంతో కాంగ్రెస్ తమిళనాడు కేబినెట్ లోకి అడుగుపెట్టగలిగింది.

# అడుగుకో అవినీతి తిమింగళం...

హైదరాబాద్, మే 22, :హైదరాబాద్ జలమండలి జనరల్ మేనేజర్ కుమార్ నివాసాలపై జరిగిన ఏసీబీ దాడులు, అక్కడ బయటపడిన రూ. 100 కోట్ల అక్రమ ఆస్తుల ఉదంతం నగరంలో అవినీతి ఏ స్థాయిలో వేళ్లూనుకుందో మరోసారి నిరూపించింది. నెలకు లక్షన్నర రూపాయల పరిమిత జీతం తీసుకునే ఒక ప్రభుత్వ ఉద్యోగి, కొద్ది సంవత్సరాల వ్యవధిలోనే ఇంతటి భారీ సామ్రాజ్యాన్ని ఎలా నిర్మించగలిగారనే ప్రశ్న సామాన్యుడిని విస్మయానికి గురిచేస్తోంది. హైదరాబాద్ మహానగర పరిధిలోని ప్రభుత్వ శాఖలైన జీహెచ్‌ఎంసీ, జలమండలి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ , టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అవినీతి అనేది ఒక సమాంతర ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందింది. లంచాల రూపంలో వస్తున్న ఈ అక్రమ సొమ్మంతా మెట్రో నగర శివార్లలోని రియల్ ఎస్టేట్ రంగంలోకి అడ్డూఅదుపూ లేకుండా ప్రవహిస్తోంది. ఐటీ కారిడార్‌లోని విలాసవంతమైన గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్లు, రీజినల్ రింగ్ రోడ్డు పరిసరాల్లోని వందలాది ఎకరాల ల్యాండ్ బ్యాంకులు మెజారిటీ భాగం ఇలాంటి కలుషిత సంపాదనతోనే కొనుగోలు చేస్తున్నారు. నిజాయితీగా సంపాదించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు లేదా వ్యాపారవేత్తల కంటే, ఇరుకు గదుల్లో కూర్చునే అవినీతి ప్రభుత్వ అధికారులే నేడు రియల్ ఎస్టేట్ మార్కెట్‌ను శాసిస్తూ ధరలను కృత్రిమంగా పెంచుతున్నారు. అక్రమార్కులను పట్టుకోవడానికి ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ కేసుల పర్యవసానాలు శూన్యంగా మారుతున్నాయి. ఇటీవల వెలువడిన గణాంకాల ప్రకారం, తెలంగాణ ఏసీబీ నమోదు చేస్తున్న కేసుల్లో నిందితులకు కోర్టుల ద్వారా శిక్షలు పడుతున్న రేటు అత్యంత నిరాశాజనకంగా ఉంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో శిక్షల శాతం కేవలం 20 నుండి 25 శాతం లోపే ఉంటోంది. అంటే, పట్టుబడిన ప్రతి పది మంది అవినీతి అధికారుల్లో కనీసం ఏడుగురు చట్టంలోని లోపాల ద్వారా క్లీన్ చిట్‌తో బయటకు వస్తున్నారు లేదా కేసులను దశాబ్దాల పాటు సాగదీసి సాక్ష్యాలు లేకుండా చేస్తున్నారు. ఈ సేఫ్ ఎగ్జిట్ భరోసాయే అధికారులను మరింతగా బరితెగించేలా చేస్తోంది.ఈ వైఫల్యానికి ప్రధాన కారణం ఏసీబీ దర్యాప్తులో కనిపిస్తున్న లోపాలు . పక్కా సాక్ష్యాధారాలను కోర్టుల ముందుంచలేకపోవడమే. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో ఆస్తుల విలువను కట్టేటప్పుడు దర్యాప్తు అధికారులు మార్కెట్ విలువను కాకుండా పాత రిజిస్ట్రేషన్ విలువను ప్రామాణికంగా తీసుకోవడం నిందితులకు మేలు చేస్తోంది.

బెనామీల పేరిట ఉన్న ఆస్తులకు, సదరు అధికారికి ఉన్న ఆర్థిక సంబంధాలను చట్టబద్ధంగా నిరూపించడంలో విఫలమవుతోంది. దీనికి తోడు, కేసు నమోదైన తర్వాత చార్జ్‌షీట్ దాఖలు చేయడానికే ఏసీబీకి సంవత్సరాల సమయం పడుతుండటంతో కీలక సాక్ష్యాలు కనుమరుగవుతున్నాయి. పట్టుబడిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంలో మరియు న్యాయస్థానాల్లో విచారణ జరపడానికి అవసరమైన ప్రభుత్వ అనుమతులు రావడంలో జరుగుతున్న జాప్యం అవినీతి నిరోధక చట్టం ఆత్మను దెబ్బతీస్తోంది. ఉన్నతాధికారుల, రాజకీయ నాయకుల అండదండలు ఉన్న లంచగొండులకు ఈ శాంక్షన్లు రాకుండా తెరవెనుక పెద్ద ఎత్తున లాబీయింగ్ సాగుతుంది. ఒకవేళ ఏసీబీ గట్టిగా ప్రయత్నించి సస్పెండ్ చేయించినా, కేవలం కొన్ని నెలల వ్యవధిలోనే వారు ట్రిబ్యునళ్లు లేదా కోర్టుల నుండి స్టేలు తెచ్చుకుని, తిరిగి అదే శాఖల్లో కీలకమైన పోస్టుల్లో కొలువుదీరుతున్నారు. జలమండలి కేసులోనూ గతంలో ఇలాంటి అనుభవాలే వెలుగుచూశాయి. అవినీతి అధికారులు తమ సంపాదనను కేవలం నగదు రూపంలో కాకుండా, ఇతర దేశాల్లో పెట్టుబడులు, క్రిప్టో కరెన్సీ లేదా సుదూర ప్రాంతాల్లో బినామీల పేరుతో భూములుగా మారుస్తున్నారు. ఏసీబీ వద్ద ఉన్న పాత తరం దర్యాప్తు పద్ధతులు ఈ ఆధునిక వైట్ కాలర్ నేరాలను ఛేదించలేకపోతున్నాయి. ఫోరెన్సిక్ ఆడిటింగ్ మరియు డిజిటల్ ఎవిడెన్స్ సేకరణలో ఏసీబీ బలోపేతం కాకపోవడం వల్ల, కోర్టుల్లో నిందితుల తరపు న్యాయవాదులు సాంకేతిక కారణాలతో కేసులను కొట్టివేయించగలుగుతున్నారు. దీనివల్ల పట్టుబడటం అనేది ఒక చిన్న ప్రమాదం మాత్రమే, శిక్ష పడటం అసాధ్యం అనే భావన అవినీతి తిమింగలాల్లో బలపడింది. ఏసీబీ కేవలం దాడుల నాటి హంగామాకే పరిమితం కాకుండా, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా ఏడాది లోపే నిందితుల ఆస్తులను జప్తు చేసే అధికారాలను పొందాలి. పట్టుబడిన వెంటనే ఆస్తులను ప్రభుత్వ పరం చేసే విధానం వస్తేనే భయం మొదలవుతుంది. ఏసీబీకి స్వయంప్రతిపత్తి కల్పించడంతో పాటు, ప్రాసిక్యూషన్ విభాగాన్ని అత్యున్నత స్థాయి న్యాయ నిపుణులతో బలోపేతం చేయాలి. అప్పుడే, లక్షల్లో జీతం ఉండి కోట్లలో ఆస్తులు కూడబెట్టే అధికారుల అక్రమ దాహానికి బ్రేకులు పడతాయన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# మణుగూరు-రామగుండం రైల్వే లైన్

కరీంనగర్, మే 22, రామగుండంలో రైలు ఎక్కి మేడారంలో మొక్కులు చెల్లించుకొని, ఆ తర్వాత భద్రాచలంలో రైలు దిగి రాముణ్ని దర్శించుకుంటే..? భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) స్టేషన్లో రైలు ఎక్కి విశాఖపట్నంలో దిగి బీచ్‌లో ఎంజాయ్ చేసి.. మళ్లీ భద్రాచలం రోడ్ మీదుగానే రామగుండం వెళ్లిపోతే..? ఊహ భలే ఉంది కదా. కొత్తగా ఏర్పాటు కానున్న రామగుండం-మణుగూరు రైల్వే లైన్‌తోపాటు.. ఇప్పటికే రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన భద్రాచలం రోడ్-కొవ్వూరు రైల్వే లైన్ ఏర్పాటయితే ఈ కల త్వరలోనే సాకారం కానుంది.తెలంగాణలో మరో కొత్త రైల్వే మార్గం అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, పారిశ్రామిక కేంద్రాలను కలుపుతూ కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కానుంది. మణుగూరు–రామగుండం కొత్త రైలు మార్గాన్ని ఐదేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ.5818.45 కోట్లు ఖర్చయ్యే ఈ ప్రాజెక్టును పబ్లిక్-ప్రయివేట్ భాగస్వామ్యంలో పూర్తి చేయనున్నారు. 207.8 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. మణుగూరు- రామగుండం మధ్య 90 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ప్రస్తుతం మణుగూరు నుంచి రామగుండం వెళ్లడానికి భద్రాచలం రోడ్, కాజీపేట మీదుగా చుట్టూ తిరుగుతూ ప్రయాణించాల్సి వస్తోంది.కొత్త రైల్వే అందుబాటులోకి వస్తే భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లోని మారుమూల గిరిజన ప్రాంతాలకు రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. గిరిజనుల అతిపెద్ద జాతర జరిగే మేడారం ప్రాంతానికి రైలులో వెళ్లొచ్చు. మంథని, భూపాలపల్లి, మేడారం, తాడ్వాయి, గోపాలరావుపేట మీదుగా ఈ రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ రైలు మార్గం న్యూఢిల్లీ-చెన్నై మార్గంలోని విజయవాడ-నాగ్‌పూర్ సెక్షన్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది.ప్రజా రవాణాతోపాటు బొగ్గు, ఎరువులు, ఆహార ధాన్యాలు, ఖనిజాల ఎగుమతులకు ఈ రైల్వే మార్గం కీలకం కానుంది. పెద్దపల్లి, ములుగు జిల్లా ప్రజలు మేడారం, భద్రాచలం లాంటి ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాలకు తక్కువ ఖర్చుతో, సౌకర్యవంతంగా వెళ్లడానికి వీలవుతుంది.ఏడాదిలోగా భూసేకరణ చేపట్టాలని.. మరో నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. భూసేకరణ, అనుమతులు, డీపీఆర్ రూపకల్పన లాంటి పనులను రైల్వే శాఖ చూసుకుంటుంది. రైలు మార్గం నిర్మాణం, నిధుల సమీకరణతోపాటు 45 ఏళ్లపాటు ఈ రైలు మార్గ నిర్వహణ బాధ్యతను ప్రయివేట్ సంస్థకు అప్పగిస్తారు. రైల్వే శాఖ పీపీపీ మోడల్‌కు సంబంధించి ప్రతిపాదనలను రూపొందించిన తర్వాత టెండర్లను ప్రారంభిస్తారు.

ఈ కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. మారుమూల గిరిజన ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. భద్రాచలం నుంచి రామగుండం చేరుకోవడం సులభం అవుతుంది. ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి భద్రాచలం-పాండురంగాపురం వరకు 186 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్‌కు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ లైన్‌కు సంబంధించి ఫైనల్ లొకేషన్ సర్వే పూర్తయ్యింది. అలాగే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), డోర్నకల్ స్టేషన్ల మధ్య డబుల్ లైన్ పనులు జరుగుతున్నాయి. దీంతోపాటు భద్రాచలం రోడ్ నుంచి ఆంధ్రాలోని కొవ్వూరు వరకు రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే తెలంగాణలోని సత్తుపల్లి వరకు 56 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ ఏర్పాటు చేశారు. ఈ మార్గాన్ని బొగ్గు రవాణా కోసం ఉపయోగిస్తున్నారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు రైల్వే లైన్ కోసం డీపీఆర్ సిద్ధమైంది. భద్రాచలం రోడ్-కొవ్వూరు లైన్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్, విశాఖపట్నం నగరాల మధ్య 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.మరో 5-10 ఏళ్లలో ఈ మూడు రైల్వే మార్గాలు పూర్తయితే.. భద్రాచలం రోడ్ మీదుగా విశాఖ నుంచి రామగుండం, హైదరాబాద్ లాంటి నగరాలకు రైళ్లను నడపొచ్చు. గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర జిల్లాలకు.. ఉత్తర తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాలకు, ఒడిశాలోని గిరిజన ప్రాంతాలకు భద్రాద్రి జిల్లాలోని రైల్వే స్టేషన్లు జంక్షన్‌లా మారతాయి.రామగుండం రైల్వే స్టేషన్‌కు ఉత్తర భారతదేశంలోని న్యూఢిల్లీ, ఆగ్రా, లక్నో, వారణాసి, గ్వాలియర్, నాగ్‌పూర్, ముంబై లాంటి కీలక నగరాలతోపాటు.. సౌతిండియాలోని చెన్నై, బెంగళూరు, తిరువనంతపురం లాంటి కీలక నగరాలతో రైల్వే పరంగా అనుసంధానం ఉంది. ఈ కొత్త రైల్వే మార్గం అందుబాటులోకి వస్తే రామగుండం నుంచి విశాఖపట్నం, రాజమండ్రి లాంటి నగరాలకు దూరం తగ్గడంతోపాటు కనెక్టివిటీ మెరుగవుతుంది.

## డెలివరీ పేరిట కాల్ ఫార్వర్డింగ్ మోసాలు..

హైదరాబాద్, మే 22ఆన్‌లైన్ షాపర్లే టార్గెట్‌గా సైబర్ నేరగాళ్లు సరికొత్త పంథాలో విరుచుకుపడుతున్నారు. ఓటీపీలు చెప్పడం, లింకులు క్లిక్ చేయడం వంటి వాటిపై ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ నేరగాళ్లు మోసాలకు సరికొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. ప్రస్తుతం కొరియర్ డెలివరీల పేరిట, కాల్ ఫార్వర్డింగ్ కోడ్‌ల ద్వారా , ఉచితంగా ఫోన్లు పంపిస్తూ ప్రజల సొమ్మును దోచేస్తున్నట్లు సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు.నేరగాళ్లు ప్రముఖ ఈ-కామర్స్ సంస్థల డెలివరీ బాయ్స్‌గా లేదా ప్రైవేటు కొరియర్ కంపెనీల ప్రతినిధులుగా ఫోన్ చేస్తారు. బాధితుల పేరు, చిరునామా ముందే సేకరించి, వాటిని సరిచూసుకుంటూ నమ్మిస్తారు. మీ పేరు మీద ఒక కొరియర్ వచ్చిందని, ఎలాంటి బుకింగ్ చేయలేదని చెబితే పొరపాటున వచ్చి ఉండొచ్చని నమ్మిస్తారు.ఆ ఆర్డర్‌ను రద్దు చేయడానికి లేదా చిరునామా ధృవీకరణ కోసం ఫోన్‌లో ×21× ఫోన్ నంబరు హ్యాష్ (౻) డయల్ చేయాలని కోరతారు. అలా డయల్ చేయగానే బాధితుల ఫోన్‌కు వచ్చే కాల్స్, ఓటీపీలు, వాట్సాప్ వెరిఫికేషన్ కోడ్‌లు పూర్తిగా సైబర్ నేరగాళ్లకు ఫార్వర్డ్ అయిపోతాయి. దీనిని ఆసరాగా చేసుకుని బ్యాంక్ ఖాతాల నుండి డబ్బును కాజేస్తున్నారు.టెలికాం శాఖ (డీవోటీ) లేదా వివిధ బ్యాంకుల క్రెడిట్ కార్డు విభాగం ప్రతినిధులమంటూ ఫోన్ చేసి, సిమ్ కార్డు తనిఖీ చేసుకోకపోతే సేవలు నిలిచిపోతాయని బెదిరిస్తారు. తనిఖీ కోసం అడిగితే నేరుగా ఇంటికే కొరియర్ ద్వారా ఒక ఫోన్‌ను పంపిస్తారు. ఆ ఫోన్లలో ముందస్తుగానే ప్రమాదకరమైన మాల్వేర్‌ను ఇన్‌స్టాల్ చేసి ఉంచుతారు. బాధితులు ఆ ఫోన్లలో తమ సిమ్ కార్డు వేయగానే బ్యాంకింగ్ ఓటీపీలన్నీ నేరగాళ్లకు చేరిపోతాయి. ఇలా ఢిల్లీ, చెన్నై, బెంగళూరు నగరాల్లో భారీ మోసాలకు పాల్పడ్డారు.

# రెండు ప్యాకేజీలుగా రీజినల్ రింగ్ రోడ్డు

హైదరాబాద్ మే 22, తెలంగాణ ప్రభుత్వం కేంద్రం సహకారంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో కీలక ముందడుగుపడింది. కేంద్రం ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.. 5 ప్యాకేజీలను 2 ప్యాకేజీలుగా కుదించి వేర్వేరుగా ఎన్‌హెచ్ఏఐ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ రీజినల్ రింగ్ రోడ్డు మొత్తం 161.518 కిలోమీటర్లు ఆరు వరుసలుగా రూ.9,362.4 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఈ రీజినల్ రింగ్ రోడ్డు టెండర్లకు సంబంధించి జులై 7వ తేదీ ఉదయం 11 గంటల వరకు గడువు ఉంది.. ఆలోపు ఆన్‌లైన్‌లో బిడ్‌లను సమర్పించాలని అధికారులు సూచించారు. ఆ మరుసటి రోజు బిడ్‌లు తెరుస్తారు. డిజైన్, బిల్ట్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ ప్రాతిపదికన ఈ ఆర్ఆర్ఆర్ పనులు చేపట్టాల్సి ఉంటుందని ఎన్‌హెచ్ఏఐ నోటిఫికేషన్‌లో తెలిపింది.ఈ ఆర్ఆర్ఆర్ సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్‌లో మొదలై.. యాదాద్రి భువనగిరి జిల్లా తంగడ్‌పల్లి దగ్గర ముగుస్తుంది. ప్యాకేజీ 1లో 83.518 కిలోమీటర్లు పొడవున సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ వరకు రూ.4,918.71 కోట్లు వ్యయంగా అంచనా వేస్తున్నారు. ప్యాకేజీ 2లో మొత్తం 78 కిలోమీటర్లు కాగా.. రూ.4,443.69 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఇప్పటికే ప్యాకేజీ-1, ప్యాకేజీ-2లో భూమిని సేకరించారు. ఈ ఖీఖీఖీలో 9చోట్ల నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలు కనెక్ట్ అవుతాయి. 9 టోల్‌ప్లాజాలా?, 44 పెద్ద బ్రిడ్జిలు, 127 చిన్న బ్రిడ్జిలు, 44 అండర్ పాస్‌లు, 4 ఆర్వోబీలు రానున్నాయి.రెండేళ్లుగా ఆర్ఆర్ఆఱ్ ఉత్తర భాగం పనులు వాయిదాపడుతున్నాయి. 2024 డిసెంబర్‌లో రీజినల్ రింగ్ రోడ్డును 4 వరుసలుగా ఐదు ప్యాకేజీలలో నిర్మించేందుకు టెండర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. వాస్తవానికి ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులకు సంబంధించి గతేడాది నవంబరు నెలలో ఆరు వరుసలుగా ఐదు ప్యాకేజీలుగా విభజించి ఎన్‌హెచ్ఏఐ టెండర్లు పిలిచిన సంగతి తెలిసిందే. కానీ కొన్ని కారణాలతో బిడ్‌లు దాఖలు కాలేదు. ఎన్‌హెచ్ఏఐ ఈ ఏడాది ఫిబ్రవరిలో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తరభాగం పనులను రెండు ప్యాకేజీలకు కుదించింది. అలాగే ఆర్ఆర్ఆర్‌కు ఎన్‌హెచ్-161ఏఏ నంబరు కూడా కేటాయించారు. తాజాగా రెండు ప్యాకేజీలుగా మార్చి నోటిఫికేషన్ కూడా ఇచ్చారు.

ఈ బిడ్‌లు తెరిచిన టెండర్ ఖరారు చేసిన తర్వాత లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ అందిన మూడేళ్లలో పనులను పూర్తి చేయాల్సి ఉంటుంది. అన్నీ కుదిరితే 2029నాటికి ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. మొత్తం మీద ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించి టెండర్లు ప్రక్రియ మొదలైంది.

# హైదరాబాద్ లో కోపైలట్ 365

హైదరాబాద్ మే 22, మైక్రోసాఫ్ట్ సంస్థ భారతదేశంలో తన క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మౌలిక సదుపాయాలను భారీగా విస్తరిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే విశాఖపట్నంలో ఒక డేటా సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపిన ఐటీ దిగ్గజం, ఇప్పుడు తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మరో ప్రతిష్టాత్మక డేటా సెంటర్ నిర్మాణానికి నడుం బిగించింది. ఆసియా ఖండంలోనే మైక్రోసాఫ్ట్ పెడుతున్న అతిపెద్ద పెట్టుబడిగా ఇది నిలవనుంది.గత సంవత్సరం డిసెంబర్‌లో మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల తన భారత ఏఐ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలుసుకున్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా తమ ఉనికిని, సాంకేతిక సామర్థ్యాన్ని మరింత విస్తరించడానికి రాబోయే నాలుగేళ్లలో కంపెనీ ఏకంగా 17.5 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ లో డాటా సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.అయితే 2026 మధ్య నాటికి ఈ కొత్త డేటా సెంటర్‌ను ప్రారంభించే అవకాశం ఉందని, దీనితో భారతదేశంలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద హైపర్‌స్కేల్ ఉనికిని కలిగి ఉంటుందని సత్య నాదెళ్ల స్పష్టం చేశారు.భారతదేశంలో మైక్రోసాఫ్ట్ అజూర్ క్లౌడ్ సేవలతో పాటు, వారి సరికొత్త ఏఐ అసిస్టెంట్ 'కోపైలట్ 365' కి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. నెలకు సుమారు 30 డాలర్ల ధర కలిగిన ఈ అధునాతన ఏఐ సహాయకుడిని వినియోగించుకోవడానికి భారతీయ కార్పొరేట్ రంగం ఎంతో ఆసక్తి చూపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆసియా వ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ కేటాయించిన భారీ పెట్టుబడిలో సింహభాగం నేరుగా ఈ హైదరాబాద్ డేటా సెంటర్ నిర్మాణానికే తరలిరావడం విశేషం.

హైదరాబాద్‌లో ఏర్పాటు కాబోతున్న ఈ డేటా సెంటర్ ప్రధానంగా భారతదేశంలోని ప్రముఖ ఐటీ దిగ్గజాల ఏఐ సేవల అవసరాలను తీర్చడమే లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుతం ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వంటి ప్రధాన కంపెనీల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవల కోసం డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. సమాచారం ప్రకారం.. ఈ టాప్ ఐటీ కంపెనీలలో ప్రతి ఒక్కటి ఇప్పటికే సుమారు 50,000 కోపైలట్ లైసెన్సులను కలిగి ఉన్నాయి. ఈ భారీ డిమాండ్‌కు అనుగుణంగా అత్యంత వేగవంతమైన, సురక్షితమైన క్లౌడ్ మౌలిక సదుపాయాలను అందించడంలో హైదరాబాద్ డేటా సెంటర్ కీలక పాత్ర పోషించనుంది.

# ల్యాండ్ బ్యాంక్ ఎక్కడ...

హైదరాబాద్, మే 22, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఉద్దేశించిన 'ల్యాండ్‌బ్యాంక్' యాప్ రూపకల్పనలో తీవ్ర ఆలస్యం జరుగుతోంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ప్రభుత్వ భూముల వివరాలన్నింటినీ ఒకే చోట భద్రపరిచేందుకు రెండేళ్ల క్రితమే ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ యాప్ బాధ్యతలను తొలుత సీజీజీ (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) కి అప్పగించినప్పటికీ, ఆ తర్వాత మరో సంస్థ ఈ ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తామని ముందుకు వచ్చింది.ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఖాళీ స్థలాలు, క్వార్టర్స్, వివిధ శాఖలకు కేటాయించిన భూములు, అలాగే కోర్టు వివాదాల్లో ఉన్న స్థలాల వివరాలను యాప్‌లో పొందుపరిచే ప్రక్రియ ఏడాది క్రితమే ప్రారంభమైనప్పటికీ ఇప్పటికీ పూర్తి కాలేదు. హైదరాబాద్‌లో ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో కూడా అమలు చేయాలని భావించినా, యాప్ ఇంకా అందుబాటులోకి రాకపోవడంతో ప్రక్రియ నిలిచిపోయింది.ప్రభుత్వ భూములను యాప్‌లో నమోదు చేసే సమయంలో బహుభుజి, జియో కోఆర్డినేట్ల పద్ధతిని ఉపయోగించాలని నిపుణులు సూచించారు. దీనివల్ల ఒక్క అంగుళం భూమి కూడా కొలతల్లో తేడా రాకుండా రికార్డవుతుంది. ఎవరైనా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడానికి ప్రయత్నిస్తే జియో కోఆర్డినేట్ల ద్వారా అధికారులకు సమాచారం అందుతుంది. క్షేత్రస్థాయి ఫోటోలు, మార్పుల వివరాలు కోర్టుల్లో బలమైన సాక్ష్యాధారాలుగా ఉపయోగపడతాయి.హైదరాబాద్ జిల్లాలోని నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూములు, గృహ సముదాయాలను జియో ట్యాగింగ్ ద్వారా ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంపై రెవెన్యూ అధికారులకు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. ప్రతి మండలం పరిధిలోని వివరాలను డిజిటల్ పద్ధతిలోకి మార్చి, జిల్లా మొత్తానికి ఒక మ్యాప్ సిద్ధం చేయాలని భావించారు.

అయితే అధికారులకు శిక్షణ పూర్తయినప్పటికీ, యాప్ ఇంకా అందుబాటులోకి రాకపోవడంతో ఆ శిక్షణ అంతా ప్రస్తుతం వృథాగా మారింది.

# ఏడుపాయల.... అవస్థల పాలిలా..

మెదక్, మే 22, పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా తయారైంది ఏడుపాయల పరిస్థితి. పాలకవర్గం లేకపోవడంతో కూడా వసతులను పట్టించుకునే వారు కరవయ్యారని చెప్పవచ్చు. ఆదివారాలు, ఇతర సెలవు రోజుల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా పొరుగు జిల్లాలు, ప్రధానంగా జంట నగరాల నుంచి, పొరుగున ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వేలాదిభక్తులు ఏడుపాయల వన దుర్గామాత దర్శనానికి తరలి వస్తారు.దేశంలోనే రెండో వనదుర్గా మాత ఆలయం. రాష్ట్రవ్యాప్త గుర్తింపు ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గామాత ఆలయం. జంటనగర వాసులు, పొరుగు రాష్ట్రాల వారిని ఆకర్షిస్తున్న పర్యాటక కేంద్రం. ఏడాది పొడవునా భక్తులతో కిటకిటలాడే ప్రాంగణం. ఏటా రూ. కోట్లలో సమకూరే ఆదాయం. అలాగైతే అక్కడ అన్ని వసతులు బాగుంటాయని, సందర్శకులకు ఏ ఇబ్బంది ఉండదని అనుకుంటే మాత్రం పొరపడినట్లే.వచ్చిన భక్తులు మంజీరా నదీపాయల్లో పుణ్యస్నానాలు చేసి అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీ. నది పాయల్లో ఉన్న నీరు ఎక్కువ రోజులు కావడంతో కలుషితమయ్యాయి. దీంతో చేసేదేమీ లేక భక్తులు ఆ మురుగునీటిలోనే స్నానాలు ఆచరిస్తున్నారు. జల్లు స్నానాలు ఏర్పాటు చేస్తే కొంతమేర ఉపశమనం ఉన్నా అధికారులు ఆ ఆలోచన కూడా చేయడం లేదని భక్తులు మండిపడుతున్నారు. అంతేగాక ఆ నీటిలోనే పాత దుస్తులు, చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధభరితంగా మారింది. ముఖ్యంగా పుణ్య స్థానమాచరించిన అనంతరం మహిళా భక్తులు దుస్తులు మార్చుకునేందుకు గదులు లేకపోవడంతో వారు అసౌకర్యానికి గురవుతున్నారు.శౌచాలయాలు నిర్మించి వినియోగంలోకి తీసుకు రాకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మాఘ అమావాస్య, మహాశివరాత్రి పర్వదినాన నిర్వహించే జాతర ఉత్సవాలకు తాత్కాలికంగా మరుగుదొడ్లు నిర్మించి చేతులు దులుపుకుంటారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఏడుపాయల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

సమస్యలను గుర్తించి, పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తాం.

మహిళలు దుస్తులు మార్చుకునే రేకుల గదులను స్నాన ఘట్టాల వద్ద ఏర్పాటు చేస్తాం. జల్లు స్నానాలు, మరుగుదొడ్లను సైతం వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడతాం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం.

# అల్లాడుతున్న ఉత్తర తెలంగాణ

అదిలాబాద్, మే 22, తెలంగాణ రాష్ట్రంలో భానుడు భగభగలాడుతున్నాడు. గత కొన్ని రోజులుగా పెరుగుతున్న ఎండల తీవ్రత ప్రస్తుతం పతాక స్థాయికి చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 డిగ్రీల వరకు అధికంగా నమోదు అవుతుండటంతో జనం ఇబ్బంది పడుతున్నారు. పరిస్థితి తీవ్రతను గమనించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేస్తూ హెచ్చరికలు చేసింది. రాష్ట్రంలో మంగళవారం నాటి వాతావరణ గణాంకాలు భయం గొల్పుతున్నాయి. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల ఐలాపూర్‌లో 45.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఎండల తీవ్రత చాలా ముందుగానే పెరిగింది. 2025 మే 19న రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రత 41.9 డిగ్రీలు ఉండగా, ఈ ఏడాది అదే సమయానికి 45.9 డిగ్రీలకు చేరుకోవడం వాతావరణ మార్పుల తీవ్రతకు అద్దం పడుతోంది. నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల వంటి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాలుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు మార్కును దాటేశాయి. హైదరాబాద్‌లో వేడి తీవ్రం 43 డిగ్రీలుగా నమోదు అయ్యింది. తీవ్రమైన ఎండల కారణంగా రాష్ట్రంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మంగళవారం వడ దెబ్బకు గురైన నలుగురు వ్యక్తులు మరణించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పెద్దూరుకు చెందిన రాచర్ల రాజు అనే రైతు మరణించాడు. వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం అంతారానికి చెందిన శామ్యూల్ అనే కార్మికుడు, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం మత్తడిగూడకు చెందిన లచ్చు అనే వృద్ధురాలు, శాంతినగర్‌కు చెందిన బిరుదుల కిరణ్ కుమార్ వడదెబ్బకు ప్రాణాలు వదిలేశారు. గాలిలో తేమ శాతం గణనీయంగా పడిపోవడం ఈ తీవ్రమైన వేడికి ప్రధాన కారణంగా వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గాలిలో తేమ 50 శాతం లోపు మాత్రమే ఉంటోంది. సాధారణంగా రాత్రివేళల్లో వచ్చే చల్లని గాలులు కూడా ఇప్పుడు వీయకపోవడం వల్ల రాత్రిపూట కూడా ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరాల్లో కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వేడి ప్రభావం మరింత ఎక్కువగా ఉంటోంది. రానున్న రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు 46 నుంచి 47 డిగ్రీల మధ్య నమోదు అయ్యే ఛాన్స్ ఉండటంతో వాతావరణ శాఖ కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, వరంగల్, హన్మకొండ, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల. ఈ ప్రాంతాల్లో మధ్యాహ్నం వేళ జనం బయటకు రావడం ప్రాణాపాయమని అధికారులు హెచ్చరించారు. ఒకవైపు ఎండలు మండుతుంటే, మరోవైపు మంగళవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గాలి వాన బీభత్సం సృష్టించింది. మెదక్, సిద్ధిపేట జిల్లాల్లో అకాల వర్షం కురిసింది. భారీగా వీచిన గాలులు కారణంగా చెట్లు విరిగిపడం, ఇళ్ల రేకులు ఎగిరిపోవడం జరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఆస్తి నష్టం పంట నష్టం కూడా జరిగింది. రానున్న 3-4 రోజుల పాటు ఈ ఎండల తీవ్రత ఇలాగే కొనసాగే అవకాశం ఉంది. అందుకే ప్రజలు ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ క్షేమంగా ఉండాలని సూచిస్తున్నారు.

ఒక వైపు ఎండ.. మరో వైపు ఉక్కపోత..

సూర్యభగవానుడు నరసింహా అవతారమెత్తాడు.. ప్రజలపై సూర్యాగ్రరూపం చూపిస్తున్నాడు.. మునుపెన్నడూ లేని విధంగా భూమి పై ఆక్రోశంతో అగ్నిఘోలం చూపిస్తున్నట్లు మంటలు మండిస్తున్నాడు.. ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ ఈ ఏడాది బానుడు భగభగమండిపోతున్నాడు. గత నాలుగు రోజులుగా భానుడి ప్రతాపానికి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. దీంతో తెల్లవారుజామున నుంచి ఎండ తన ప్రభావం చూపిస్తోంది. మధ్యాహ్నం 12గంటల నుంచి అగ్ని గోళంను తలపిస్తోంది.

ఈ ఏడాది రికార్డు స్థాయిలో ఎండలు మండిపోతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 48డిగ్రీల ఉష్ణోగ్రతలతో బానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. గతేడాది 40డిగ్రీలతో ఆగిపోయిన ఎండలు, ఈ ఏడాది ఉగ్ర రూపాన్ని చూపిస్తున్నాయి. ఖమ్మం పట్టణం లో 44 డిగ్రీల నుండి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదవుతుంది.ఒక వైపు ఎండ, మరో వైపు ఉక్కపోత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఉదయం 7గంటల నుంచి రాత్రి 6గంటల వరకు ఎండు తీవ్రత ఎక్కువగా ఉండగా, 24గంటల పాటు ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రోజంతా చెమటలతో అల్లాడిపోతున్నారు. ప్రజలు, చిరు వ్యాపారులు, ముఖ్యంగా డ్రైవర్లు బెంబెలెత్తుతున్నారు. ఎండు, ఉక్కపోతకు కూలర్లు, ఏసీలు పనిచేయడం లేదు. ఎండ తీవ్రతకు ప్రజలు వణికిపోతున్నారు. ఉదయం 10 గంటలకు రోడ్లు కాళీ అవుతున్నవి. వీధి వ్యాపారాలు వారి వారి వ్యాపారాన్ని బంద్ చేసి, వారి వ్యాపార సామాగ్రికి జాబు కాగితాలతో కప్పి ఇళ్లకు వెళ్తున్నారు. రోడ్లన్నీ 10 గంటలకే ఖాళీ అవుతుండటముతో కొన్ని షాప్ ల వారు కూడా 11 గంటలకు షాప్ లను బంద్ చేసి ఇంటికి వెళ్తున్నారు. చిన్న పిల్లలు, పెద్ద వారు ఈ వేడి గాలులకు, ఊక్క పోతకి తట్టుకోలేక పోతున్నారు.సాయంత్రం 7 గంటలకు కూడా వేడి గాలులు తగ్గడం లేదు. ఇక బిల్డింగ్ కార్మికులు, రోజు వారి పనులు చేసికొనే వారి పరిస్థితి అత్యంత దారుణం. గతంలో కూడా మేము బిల్డింగ్ పనులు చేసాము, కానీ ఎన్నడూ ఇంత వేడి చూడలేదు అని అంటున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని మాకు ఇంట్లో వుంటే పూట ఎలా గడుస్తుందని రోజు వారి పనులు చేయనుకోనే వారు బిల్డింగ్ కార్మికులు అంటున్నారు.ఉదయం నుండి రాత్రి వరకు వుండి అమ్ముకొంటేనే మా ఇల్లు గడుస్తవి, ఈ ఎండల వలన 10 గంటలకే ఇళ్లకు వెళ్లి మళ్ళీ సాయంత్రం వస్తున్నాము, మా వ్యాపారాలు సగానికి సగం తగ్గావని, రెండు సార్లు ఇళ్లకు వెళ్ళటంతో ఖర్చులు కూడా పెరిగావని వీది వ్యాపారాలు చెబుతున్నారు.

ప్రభుత్వం హెచ్చరిక

ఎండలతీవ్రతమరింతఎక్కువఅయ్యే అవకాశం ఉందని ప్రజలేవ్వరు బయటకు రావోద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నాయి. రాబోయే రోజుల్లో మరింత ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉందని, అవసరముంటేనే బయటకురావాలనిఅధికారులు చెబుతున్నారు. తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఇంట్లో నుంచి బయటకు వెళ్ళవద్దని ప్రభుత్వం ప్రజలను హెచ్చరించింది.ఊరి ప్రయాణాలు రద్దు చేసుకోవాలని సూచించారు. అయితే ఎండలు తగ్గాలని ప్రజలు దేవుడ్ని జనం ప్రార్థిస్తున్నారు.. మరీ రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత పెరుగుతుందా..,? తగ్గుతుందా..? వేచి చూడాల్సిందే..?

# బెజవాడలో జీప్‌లతో ఢీకొట్టుకొన్న యువకులు

## పరుగులు తీసిన జనం

## యువతి వ్యవహారంలో మనస్పర్థలే కారణం :

ఎదురెదురుగా దూసుకొస్తూ...వారిద్దరూ చిన్ననాటి నుంచి ప్రాణ స్నేహితులు. ఓ యువతి వ్యవహారంలో మనస్పర్థలు తలెత్తాయి. ఇది కాస్త ముదిరి.. నడిరోడ్డుపై వాహనాలతో ఢీకొట్టుకునే వరకు వెళ్లింది. అవి ధ్వంసమైనా.. పగ, కసి చల్లారక.. దిగి కలియబడ్డారు.



ఈ ఘటన చూసి.. రోడ్డుపై వెళ్తున్న వారు భయంతో పరుగులు పెట్టారు. ఫ్యాక్షన్ సినిమాలోని పతాక సన్నివేశాలకు ఏమాత్రం తీసిపోని ఈ ఘటన విజయవాడలో హైటెన్షన్ రోడ్డులో గురువారం రాత్రి జరిగింది..సవాళ్లు విసురుకుని.. తాడిగడపకు చెందిన లింగమనేని రోహిత్ ఇంజినీరింగ్ విద్యార్థి.విజయవాడలోని భారతీనగర్‌కు చెందిన బోల్లా ఓమ్.. తన తండ్రితో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం చూసుకుంటున్నాడు. ఇతను వైకాపా నేత జోగి రమేష్‌కు బంధువుగా చెప్పుకొనేవాడు. జగన్ పుట్టిన రోజును కూడా తాడేపల్లిలో తాను చదివే ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఘనంగా చేశాడు. వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించాడు. ఓమ్, రోహిత్ ఇద్దరూ చిన్ననాటి నుంచి స్నేహితులు. ఓ యువతి వ్యవహారంలో ఇద్దరి మధ్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో రోహిత్‌కు ఓమ్ ఫోన్ చేశాడు. ఎక్కడ ఉన్నావని ప్రశ్నించాడు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది. తాను పటమట ఆర్ఆర్ గార్డెన్‌లోని హైటెన్షన్ రోడ్డులో ఉన్నానని చెప్పాడు. ఇద్దరు ఒకరికొకరు సవాళ్లు విసురుకున్నారు.ఒకదానికొకటి ఢీకొట్టుకుంటూ..ఓమ్.. తన థార్ జీప్‌పై రోహిత్ ఉన్న ప్రాంతానికి గురువారం రాత్రి వెళ్లాడు. రోహిత్ జీప్‌ను ఢీకొట్టాడు. ఆగ్రహంతో ఇద్దరూ పరస్పరం రోడ్డుపైనే పలుసార్లు ఒకరి వాహనాన్ని మరొకరు బలంగా ఢీకొట్టుకున్నారు. ఇలా ఢీకొట్టుకుంటూ సుమారు 100 మీటర్లు రోడ్డుపై ఈడ్చుకుంటూ హడావుడి చేశారు. యాక్షన్ సీన్లను తలపించేలా ఢీకొట్టుకున్నారు. ఆ సమయంలో రోడ్డుపై వాకింగ్ చేస్తున్న వారు, అటుగా వెళ్తున్న ప్రజలు.. భీతావహ దృశ్యాలను చూసి భయాందోళనలతో పరుగులు తీశారు. అప్పటికీ ఇద్దరూ వెనక్కి తగ్గలేదు. జీప్‌లు దిగి రాడ్లతో మళ్లీ కారు అద్దాలను పగలకొట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి సమీపంలోని పటమట పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించారు. పోలీసులు వచ్చే సరికి జీప్‌ను వదిలేసి రోహిత్ పరారయ్యాడు. ఓమ్‌ను స్టేషన్‌కు తీసుకువెళ్లి విచారిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పవన్‌కిషోర్ తెలిపారు. గొడవ జరిగినప్పుడు ఒకరి వాహనంలో ఓ యువతి, మరో వాహనంలో కొందరు యువకులు ఉన్నట్లు తెలిసింది.

# అర్ధరాత్రి వేళ నిఘా మరింత పటిష్టం : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు రాత్రి వేళ నిఘాను మరింత బలోపేతం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలు, దొంగతనాలు తదితర ఘటనలను అరికట్టేందుకు బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహించడంతో పాటు నైట్ బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో నిన్న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జగిత్యాల, కోరుట్ల, మేడిపల్లి ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి పెట్రోలింగ్ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ? రాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. సమయానుకూలంగా స్పందిస్తూ నేరాలకు ముందుగానే అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. ముఖ్యంగా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలను నియంత్రించేందుకు రాత్రి నిఘాను మరింత పటిష్టం చేశామని పేర్కొన్నారు.జిల్లాలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పోలవరంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ పర్యటన

పోలవరం ఆంధ్ర ప్రదేశ్ జలవనరుల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ పోలవరం ప్రాజెక్టులో శుక్రవారం పర్యటించారు. గురువారం రాత్రి పోలవరం ప్రాజెక్ట్ అతిథి గృహంలో బస చేసిన ఆయన ఉదయాన్నే పర్యటన ప్రారంభించారు. పోలవరం ప్రాజెక్ట్ స్పిల్ వే, ఎగువ, దిగువ కాఫర్ డ్యాముల్లు, డయాఫ్రమ్ వాల్, ఫిష్ లాడెర్ మొదలైన వాటిని ఆయన పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పనుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్ట్ జల విద్యుత్ కేంద్రం పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్ట్, జల విద్యుత్ కేంద్రం పనుల పురోగతి తదితర అంశాలపై శశిభూషణ్ కుమార్ సమీక్షించనున్నారు. కొద్దీ రోజుల క్రితం శశిభూషణ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. శశిభూషణ్ వెంట పర్యటనలో పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సి ఈ ఓ సంజీవ్ వోహ్రా, చీఫ్ ఇంజనీర్ కే రమేష్ బాబు, ఆంధ్ర ప్రదేశ్ జలవనరుల శాఖ సలహాదారు ఎం వెంకటేశ్వర రావు, చీఫ్ ఇంజనీర్ కే నరసింహమూర్తి, ఎస్ ఈ ఆర్ రామచంద్ర రావు, నిర్మాణ సంస్థ జి ఎంలు ఏ గంగాధర్, ప్రసేన్జిత్ మజుందార్, డీజీఎం మురళి పమ్మి తదితరులు ఉన్నారు.

# కొండుర్గ్ పీఎస్ ను తనిఖీ చేసిన సీపీ తరుణ్ జోషి



హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ కమిషనర్ డా. తరుణ్ జోషి కొండుర్గ్ పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీ జరిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యేకంగా ఆరా తీసారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని పోలీసులకు ఆదేశం ఇచ్చారు. చట్ట అమలులో కఠినంగా ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. స్టేషన్కు వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా విధులు నిర్వహించాలని సూచాంచారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎక్కువగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

## మచిలీపట్నంలో బయటపడ్డ కామర్స్ లెక్చలర్ కామ లీలలు

### నిరుద్యోగ యువతికి ఉద్యోగం ఇప్పిస్తానని ఆశ చూపి లోబర్చుకునేందుకు ప్రయత్నం కామ లెక్చరర్ దురాగతాన్ని బట్ట బయలు చేసిన భార్య

మచిలీపట్నం గతంలో మచిలీపట్నంలోని ఓ మహిళా కాలేజీలో లెక్చరర్ గా పనిచేసి ప్రస్తుతం అవనిగడ్డ లోని ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న జాషువా, ఉద్యోగ వేటలో ఉన్న యువతి నిస్సహాయతను అదునుగా చేసుకుని లోబరుచుకునే ప్రయత్నాలు చేసాడు. మచిలీపట్నం గొడుగు పేటలోని ఓ దేవాలయానికి సమీపంలో ఇంటిని అద్దెకి తీసుకుని ఉద్యోగం కావాలంటే తన కోరిక తీర్చాలంటే యువతిని లోబరుచుకునే ప్రయత్నం చేసాడు.

విషయం తెలుసుకుని భార్య అద్దె ఇంట్లో ఉంటున్న భర్తను తుక్కు రేగేల కొట్టింది.

గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య వివాదాలు రావడంతో అవనిగడ్డలోని ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తూ బందరు ప్రాంతంలో ఇంటిని అద్దెకి తీసుకొని అధ్యాపకుడు జాషువా నివాసం వుంటున్నాడు. మహిళలకు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మాయమాటలతో మభ్యపెట్టి లోపర్చుకుంటూ వికృత చేష్టలను చేపడుతున్నాడని భార్య ఆరోపణ.

కామర్స్ లెక్చరర్ గా పనిచేసే జాషువా తో తనకు 25 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని... వేరే మహిళలతో అక్రమ సంబంధాలను కొనసాగిస్తూ తనతో గొడవలు పడుతూ ఉండేవాడని ఆరోపించింది. మోసపూరిత వైఖరితో మహిళల జీవితాలతో ఆడుకుంటున్న తన భర్త పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

## 18 కిలో మీటర్లు సైకిల్ తొక్కిన మంత్రి నిమ్మల

అమరావతి రెండో వారం నో వెహికల్ డే సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడ పాలకొల్లు నుండి ట్రైన్ లో సాధారణ ప్రయాణికులతో కలసి విజయవాడ చేరుకున్నారు. రామవరప్పాడు రైల్వే స్టేషన్ నుండి మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం వరకు సైకిల్ తొక్కారు. మంత్రి సుమారు 18 కిలోమీటర్లు సైకిల్ తొక్కారు. వరుసగా 2వ వారం కూడా నో వెహికల్ డే సందర్భం గా సైకిల్ తొక్కారు. తాడేపల్లి దగ్గర మంత్రి నిమ్మల కు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ స్వాగతం పలికారు. ఒకే సైకిల్ పై పార్టీ కార్యాలయానికి మంత్రి నిమ్మల, పల్లా శ్రీనివాస్ వచ్చారు.మంత్రి మాట్లాడుతూ జగన్ ఒక పిచ్చి తుగ్లక్. జగన్ మావిగన్ అంటే కూటమి భయపడటం లేదు...ప్రజలే భయపడుతున్నారు. అధికారం కోసం జగన్ ఎంతకైనా తెగిస్తాడు. హత్య రాజకీయాలు జగన్ కి అలవాటు. అమరావతి లో జరుగుతున్న పనులు చూసి జగన్ కి భయం మొదలుఅయింది. అందుకే అమరావతి పై జగన్ విషం కక్కుతున్నాడు.

# ఇంద్రకీలాద్రిపై భక్తుల కోలాహలం సేవా పథంలో చైర్మన్ మరియు అధికారులు

విజయవాడ, మే 22: ఇంద్రకీలాద్రిపై వేసవి సెలవులు మరియు శుక్రవారం కావడంతో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ, అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థాన చైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) మరియు ఇన్-చార్జ్ ఈఓ శ్రీ రంగారావు గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ముఖ్య అంశాలు:క్యూలైన్ల పర్యవేక్షణ: చైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ మరియు ఈఓ శ్రీ రంగారావు గారు రోజంతా భక్తుల మధ్యే ఉండి, క్యూలైన్లను స్వయంగా పర్యవేక్షించారు. భక్తులతో ముచ్చటిస్తూ వారి సమస్యలను తెలుసుకుని, దర్శనం సాఫీగా సాగేలా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకున్నారు.అంతరాలయ దర్శనం నిలిపివేత: భక్తుల రద్దీ అసాధారణంగా పెరగడంతో, సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించే ఉద్దేశంతో ఉదయం 10 గంటల నుండి అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. దీనివల్ల క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు అమ్మవారి దర్శనం వేగంగా లభించింది.వేసవి ఉపశమన చర్యలు: ఎండ వేడి నుండి భక్తులను రక్షించేందుకు క్యూలైన్లలో చల్లని మజ్జిగ, శుద్ధి చేసిన తాగునీటిని నిరంతరాయంగా పంపిణీ చేశారు. ఎక్కడా నీటి కొరత లేకుండా దేవస్థాన సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు.అన్నప్రసాద వితరణ: భక్తుల సౌకర్యార్థం రోజంతా ఉచిత అన్నప్రసాద వితరణ మరియు పులిహోర ప్రసాదాల పంపిణీ కొనసాగింది. భక్తులు సంతృప్తి చెందేలా నాణ్యమైన భోజన సదుపాయం కల్పించారు.ట్రస్ట్ బోర్డ్ సభ్యుల సేవలు: ధర్మకర్తల మండలి (ట్రస్ట్ బోర్డ్) సభ్యులు కూడా సామాన్య భక్తుల సేవలో నిమగ్నమయ్యారు. స్వయంగా భక్తులకు నీరు, మజ్జిగ అందిస్తూ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు

# రంగారెడ్డి డిప్యూటీ కలెక్టర్ ఇళ్లలో ఏసీబీ సోదాలు





వనస్థలిపురం రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కలెక్టర్ యధు వంశీ మోహన్కు సంబంధించి 8 ఇళ్లలో ఏసీబీ తనిఖీలు జరిగాయి. వంశీ మోహన్పై ఆదాయానికి మించి ఆస్తుల కేసు ఏసీబీ నమోదు చేసింది. వంశీ మోహన్ శేరిలింగంపల్లితో పాటు ఇతర ప్రాంతాల్లో ఆర్డీవో పనిచేసారు. పెద్దఎత్తున ప్రభుత్వ ఆస్తులు కొట్టేసినట్లు వంశీ మోహన్పై ఆరోపణలు వచ్చాయి. అబ్దుల్లాపూర్ మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాల భూమి కాజేసినట్లు ఆరోపణలు వున్నాయి. తన మామ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి రియల్టర్కు దారాదత్తం చేసినట్లు, ఓ రియల్టర్ నుంచి 10 ప్లాట్లు గిఫ్ట్ డీడ్ తీసుకున్నట్లు ఏసీబీ గుర్తించింది. వంశీ మోహన్పై రూ.వందల కోట్ల ఆస్తులు ఏసీబీ అధికారులు గుర్తించారు.

# సీఎం రేవంత్ ప్రత్యక్షంగా కొనుగోలు కేంద్రాలకు వెళ్లి రైతులకు భరోసా కల్పించాలి కవిత




హైదరాబాద్ తెలంగాణ రక్షణ సేన అధ్వర్యంలో శుక్రవారం నాడు నిరసన కార్యక్రమం జరిగింది. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తదితరులు పాల్గొన్నారు.

కవిత మాట్లాడుతూ రైతుల గోస పట్టని సర్కారుకు బుద్ధి రావాలని సెక్రటేరియట్ ముందు నిరసన తెలపడం జరిగింది.ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంటలను కొనుగోలు చేసి వారికి బాసటగా నిలవాలన్న సోయి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి లేదని విమర్శించారు.

మండుతున్న ఎండలతో వడదెబ్బకు గురై కల్లాల్లోనే ఊపిరి వదులుతున్నారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యం, మక్కలు, పొద్దుతిరుగుడు పువ్వు, జొన్నలను ఆరబెడుతూ కాంటా వేసే వారి కోసం ఎదురు చూస్తున్నారు. తూకంలో తరుగు తీస్తున్నారు. తేమ పేరిట కొనుగోళ్లను ఆలస్యం చేస్తున్నారు. ఏ గ్రేడ్ ధాన్యాన్ని బి గ్రేడ్ గా చెప్తూ రైతులను మిల్లర్లు మోసం చేస్తున్నా పట్టించుకునే నాథుడు లేడు. రెండున్నరేళ్లుగా వ్యవసాయ శాఖను సమీక్షించని సీఎం రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రం. ఇప్పటికైనా ముఖ్యమంత్రి బుద్ధి తెచ్చుకుని ప్రత్యక్షంగా కొనుగోలు కేంద్రాలకు వెళ్లి రైతులకు భరోసా కల్పించాలని అన్నారు.

పండిన ప్రతి గింజనూ కొనుగోలు చేయాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తున్నది. ఇవాళ సెక్రటేరియట్ ముందు వడ్లు పోసి నిరసన తెలిపాం. ఇది శాంపిల్ మాత్రమే... వానలు పడే లోపే కొనుగోళ్లను పూర్తిచేయకపోతే... తెలంగాణ రక్షణ సేన రంగంలోకి దిగుతుంది. మీ మంత్రులు, ఎమ్మెల్యేలు తెలంగాణలో తిరగలేని పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరిస్తున్నామని అన్నారు.

## కేంద్రీయ విద్యాలయం తెచ్చే దమ్ము లేదు కానీ.. గొప్పలకు మాత్రం తక్కువ లేదా?": ఎమ్మెల్యే సంజయ్ పై భోగ శ్రావణి రౌద్రం



జగిత్యాల :మే 22: జగిత్యాల నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు తక్షణమే అనువైన ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని, విద్యార్థుల భవిష్యత్తుతో స్వార్థ రాజకీయం చేయడం మానుకోవాలని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ బాధ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు జగిత్యాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కనీసం ఐదు ఎకరాల స్థలం అవసరమనే నిబంధన తెలిసికూడా, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కావాలనే చల్గల్ ప్రాంతంలో కేవలం రెండు ఎకరాల స్థలాన్ని చూపిస్తూ కేంద్ర ప్రతిపాదనలు తిరస్కరణకు గురయ్యేలా చేస్తున్నారని మండిపడ్డారు. సమగ్ర పాఠశాల కోసం ఇరవై ఎకరాలు సేకరిస్తున్న ప్రభుత్వం, కేంద్రీయ విద్యాలయంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని, ఎమ్మెల్యే కేవలం తన పాత కాంట్రాక్టు బిల్లుల క్లియరెన్స్ కోసమే అధికార పార్టీలోకి మారారని ఆరోపించారు. తక్షణమే చల్గల్ ప్రాంతంలో ఐదు ఎకరాలు కేటాయించి అద్దె భవనంలో తరగతులు ప్రారంభించాలని కోరారు. జగిత్యాల పురపాలక సంఘం పరిధిలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన అరవై రెండు కోట్ల రూపాయల నిధుల్లో ఒకటి నుండి నలభై ఎనిమిది వార్డుల వరకు భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని, గతంలోనే పూర్తయిన సిమెంట్ రోడ్ల పనులకు మళ్లీ టెండర్లు పిలుస్తూ అరవై కోట్ల రూపాయల మేర కుంభకోణానికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరితహారం, రహదారి మధ్య నిరోధకాల నిర్మాణాలు, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలపై తక్షణమే విజిలెన్స్ విచారణ జరపాలని పట్టుబట్టారు. అభివృద్ధి హక్కుల బదిలీ తీర్మానం ఆమోదం పొందినా ప్రతిష్టాత్మకమైన యావర్ రోడ్డు విస్తరణను ఎమ్మెల్యే తనకు కావాల్సిన వారి ప్రయోజనాల కోసమే ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని, చిత్తశుద్ధి ఉంటే ఆ రోడ్డు విస్తరణను పూర్తి చేసి చూపించాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, నలభై రెండో వార్డు కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్, ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, ఉపాధ్యక్షులు పవన్ సింగ్, గదాసు రాజేందర్, గడ్డల లక్ష్మి, దూరిశెట్టి మమత, సిరిపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్, రేవంత్ రెడ్డి అనుబంధం వల్లనే ఆడబిడ్డకి అన్యాయం జరిగింది

### తమ రాజకీయాల కోసం ఆడబిడ్డకు అన్యాయం చేసిన వెధవ ఎవరో సమాధానం చెప్పాలి

### - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




హైదరాబాద్ గురువారం ముఖ్యమంత్రి చేసిన అడ్డగోలు వ్యాఖ్యల పైన కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక ఆడబిడ్డకు అన్యాయం జరిగిందని బయటకు వస్తే ఆ కుటుంబాన్ని బెదిరించి కౌంటర్ కేస్ పెట్టించి, నిందితుడిని తొమ్మిది రోజులు కాపాడింది ముమ్మాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే అన్నారు. మైనర్ బాలిక తనకు అన్యాయం జరిగిందని తల్లిదండ్రులతో పోలీస్ స్టేషన్కు వెళ్తే అర్ధరాత్రి వరకు నిలబెట్టి, తీవ్ర ఆవేదనకి గురిచేసింది రాష్ట్ర ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.

బండి సంజయ్, రేవంత్ రెడ్డి కలిసి తొమ్మిది రోజుల పాటు నిందితుణ్ణి కాపాడారని కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాష్ట్ర హైకోర్టు బెయిల్ ఇవ్వనని తెగేసి చెప్పడం, తెలంగాణలోని ప్రతి ఒక్క ఆడబిడ్డ ప్రభుత్వాన్ని పైన దుమ్మెత్తి పోయడంతోనే సిగ్గు తెచ్చుకొని, చివరికి దిక్కులేని పరిస్థితుల్లో నిందితుణ్ణి అరెస్ట్ చేశారని కేటీఆర్ అన్నారు.

రాష్ట్ర హోంశాఖకు బాధ్యుడిగా ఉన్న ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి పర్యటన వల్ల పోలీసులంతా బిజీ ఉన్నారు అని అడ్డగోలు సాకులు చెప్పేందుకు చెప్పినందుకు సిగ్గుపడాలన్నారు.

ముఖ్యమంత్రి చెప్పిన మాటలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. 'ప్రధానమంత్రి వస్తే మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి చంచల్గూడలో గడిపిన సన్నిహితులు బయట అడ్డగోలుగా నేరాలు చేయవచ్చా? అలాంటి కారణాలు చెప్పడానికి ప్రభుత్వానికి సిగ్గున్నదా?' అని కేటీఆర్ ప్రశ్నించారు.

అత్యంత సున్నితమైన బాలిక విషయంలో పార్టీ తరఫున మౌనంగా ఉన్నామని, ఏనాడూ రాజకీయం చేయలేదని కేటీఆర్ తెలిపారు. కానీ ఈ రోజు ముఖ్యమంత్రి మా పైన విమర్శలు చేసిన తర్వాతనే తప్పని పరిస్థితుల్లో ఈ అంశం పైన మాట్లాడాల్సి వస్తున్నదని కేటీఆర్ తెలిపారు.

ముఖ్యమంత్రి ఒక పోక్సో (ఖూఅూా) కేస్ నిందితుడిని తొమ్మిది రోజులు దాచిపెట్టిన సందర్భం దేశంలో ఎక్కడైనా ఉన్నదా అన్న విషయం పైన స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం కేంద్రమంత్రి బండి సంజయ్కి, రేవంత్ రెడ్డికి ఉన్న అనుబంధం వల్లనే ఇద్దరు కలిసి నిందితుణ్ణి తొమ్మిది రోజులు దాచి ఉంచారని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి సన్నిహితుడి ఆసుపత్రిలో తొమ్మిది రోజుల పాటు దాసపెట్టినారన్న వార్తలు వస్తున్నాయని, దీనిపైన ప్రభుత్వం విచారణ చేయాలన్నారు.

ఆడబిడ్డకు అన్యాయం జరిగిందని బయటకు వస్తే ఆ అమ్మాయి కుటుంబం పైననే 'హనీ ట్రాప్' అంటూ కౌంటర్ కేస్ పెట్టి కుట్ర చేయించిన వెధవ ఎవరో చెప్పాలని బండి సంజయ్కి, ముఖ్యమంత్రికి కేటీఆర్ సవాలు విసిరారు. బండి సంజయ్ కొడుకు తనకు సంబంధం లేదని కోర్టు ద్వారా ఆర్డర్ తెచ్చుకున్నాడని, అంతటి దుర్మార్గమైన పరిస్థితి ఏ తండ్రికి రావద్దని కేటీఆర్ అన్నారు.

ఈ మొత్తం పోక్సో కేసు విషయంలో హనీ ట్రాప్ అంటూ అడ్డగోలు వార్తలు రాసిన మీడియా, రాయించిన వ్యక్తులు ఎవరో, వ్యక్తులు ఎవరో సమాధానం చెప్పాలని కేటీఆర్ అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి

రాష్ట్రంలో ఎక్కడ ఆడబిడ్డలకు అన్యాయం జరిగినా కొట్లాడింది తామే అని, అది లగచర్ల నుంచి మొదలుకొని అనేక అంశాల్లో మా పార్టీ తరఫున కొట్లాడుతున్నామని కేటీఆర్ అన్నారు.

బండి సంజయ్తో తనకు ఎలాంటి పంచాయితీ లేదు అని, బండి సంజయ్ తన తండ్రి గురించి అడ్డగోలుగా మాట్లాడినా ఏ రోజు నేను స్పందించలేదని కేటీఆర్ తెలిపారు. ఈ రోజు కూడా బండి సంజయ్ను ఏమనడం లేదని, కేవలం నేరస్థుడు ఎవడైనా నేరస్థుడే అనే ఆలోచనతోనే మాట్లాడుతున్నామని కేటీఆర్ అన్నారు.

బండి సంజయ్ మాదిరిగా తన కొడుకుకి తన తండ్రికి సంబంధం లేదని చెప్పుకునే పిరికివాణ్ణి కాదని, మా నాన్న పేరు కేసీఆర్, నా కొడుకు పేరు హిమాన్షు అంటూ కేటీఆర్ గట్టిగా కౌంటర్ ఇచ్చారు.

పోక్సో కేసు విషయంలో జరుగుతున్న అన్యాయం పైన ప్రశ్నిస్తే 'మా బావమరిది ఇంటి పైన డ్రగ్స్ దాడి జరిగింది' అంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, కేసు ఎందుకు పెట్టడం లేదు అని, దమ్ముంటే కేసు పెట్టి విచారణ చేయించాలని డిమాండ్ చేశారు

రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్ను మీడియా కార్యాలయాలకు ఫోన్ చేసి కాళ్లా వేళ్లా పట్టుకొని వార్తలు రాకుండా ఆపింది వాస్తవం కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు.

# మహారాష్ట్రలో దారుణ ఘటన..!

### మహారాష్ట్ర లో పులి దాడిలో నలుగురు మహిళలు మృతి..!

### ఆకులు ఎరుకోవడానికి వెళ్లిన నలుగురు మహిళలు పులి దాడిలో మృతి .!

### భయాందోళనలో గంజేవాహి అటవీ ప్రాంత ప్రజలు.!



అడవిలో బీడీ ఆకులు ఏరుకోవడానికి వెళ్లిన నలుగురు మహిళలపై ఒకేసారి పులి దాడి చేసి చంపిన సంఘటన మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా గంజేవాహి అటవీ ప్రాంతంలో చోటుచేసుకొంది దీంతో సిందేవహి తాలుకాలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఉదయం పెద్ద సంఖ్యలో గ్రామీణ ప్రజలు ఎండిపోయిన బీడీ ఆకులు ఏరుకొనేందుకు అటవీ ప్రాంతంలోకి వెళ్లగా ఉదయం 8 గంటల సమయంలో ఓ పులి మాటువేసి వారిపై దాడి చేసింది దీనితో ఘటనా స్థలంలోనే నలుగురు మహిళలు మృత్యువాత పడ్డారు. మృతులను దాదాజీ మొహర్లే, అనుబాయి దాదాజీ మొహర్లే, సంగీతా సంతోష్ చౌదరీ, సునీతా కౌశిక్ మొహర్లేగా గుర్తించారు. వీరంతా 33 ఏళ్ల నుంచి 45 ఏళ్ల మధ్యవారే... ఈ ఘటన తర్వాత అటవీ ప్రాంతం చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఫారెస్ట్ రేంజి అధికారి అంజలీ సాయంకర్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకొన్నారు. ఒకేసారి పులి దాడిలో నలుగురు మహిళలు చనిపోవడంతో అటవీ పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు.

## దళిత వర్గాల ఉన్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి మాదరి భాగ్యరెడ్డి వర్మ: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్, మే:22 శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భాగ్యరెడ్డి వర్మ 138 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, పలువురు అధికారులతో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు జీవితాంతం పాటుపడిన గొప్ప వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. దళిత బాలికల కోసం నాటి నిజాం కాలంలోనే 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించారని గుర్తుచేశారు. కుల వివక్షత నిర్మూలన, మూఢనమ్మకాలపై చైతన్యం, దేవదాసీ వ్యవస్థ నిర్మూలన, మద్యపాన నిషేధం, బాలిక విద్యా, అనేక విషయాల్లో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. ఆది హిందూ సోషల్ లీగ్ సంస్థను ఏర్పరిచి జాతుల మధ్య అంతరాలు తొలగించారని తెలిపారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి యువత భాగ్యరెడ్డి వర్మను మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో విశిష్ట మార్పులకు కృషిచేసిన మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా గొప్ప వ్యక్తుల విశేషాలను నేటి తరాలకు అందించిన వారమఅవుతామని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, బిసి, ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు ఎంపి ఈటల




సికింద్రాబాద్ అఖిల పక్ష నాయకులు, ప్రభుత్వ, రాంకీ అధికారులతో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ జవహర్ నగర్ డంప్ యార్డ్ లో క్షేత్ర పరిశీలన చేసి సమీక్ష నిర్వహించారు.

తరువాత మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో పదివేల మెట్రిక్ టన్నుల చెత్త ఒకే దగ్గర జమ అయ్యే విధానం ఎక్కడ లేదు. ఈ చెత్తను రీసైకిల్ చేస్తామని ప్రభుత్వంతో రాంకీ సంస్థ చేసుకున్న ఒప్పందం అమలు చేయడం లేదు. దీనివల్ల 40 కిలోమీటర్ల పరిధిలో ఉన్న చెరువులన్నీ కూడా నాశనం అయ్యాయి. భూగర్భ జలాలు విషతుల్యం అయ్యాయి. లక్షల మంది ప్రజల ఆరోగ్యం గాలిలో కలిసిపోయింది. కడుపుతో ఉన్నవారికి అబార్షన్లు అవుతున్నాయి. పశు సంపద చనిపోతుంది. వాతావరణ సమతుల్యత దెబ్బతిన్నది. మనిషి నివసించలేని ప్రాంతంగా మారిపోయిందని అన్నారు.

జీరో డిస్చార్జ్ ఉంటుందని, కాలుష్యం ఉండదనే.. కండిషన్స్ అన్ని తుంగలో తొక్కబడ్డాయి. గాలి నీరు ధ్వని కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలు ఆరోగ్యం పాడయింది. దీనిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి ని కలిసాము. మీరు ఈ ప్రాంత ఎంపీగా పనిచేశారు జవహర్ నగర్ డంప్ యార్డ్ సమస్య మీద మీకు సంపూర్ణ అవగాహన ఉంది.. ఇప్పుడు మీరు సమస్య తీర్చే స్థానంలో ఉన్నారు.. ప్రపంచంలో అనేక అభివృద్ధి చెందిన దేశాలు తిరిగి టెక్నాలజీ చూసి వస్తున్నారు.. బాలాజీ నగర్ లో ఈ దంపు యార్డు నుంచి ఈ ప్రజలకు విముక్తి ఉందా లేదా ? అని అడిగాము. అఖిలపక్ష నాయకులు రాంకీ అధికారులు ప్రభుత్వ అధికారులతో మాట్లాడమని చెప్తే నిన్న ఈరోజు సమావేశాలు ఏర్పాటు చేశాము. క్షేత్ర స్థాయి పరిశీలన చేశాము. కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డితో కలిసి రాంకీ ప్రతినిధులతో పరిశీలన చేశాము. దీనిమీద మూడు రోజుల్లో ఒక రిపోర్ట్ తయారు చేయమని ఆదేశించాము. రిపోర్ట్ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రితో భేటీ అయి శాశ్వత పరిష్కారం కనుగొనడం.. ఒకే దగ్గర చెత్త వేయడం కాకుండా పదిచోట్ల వేయడం ద్వారా కాలుష్యం లేకుండా చూడడం కోసం ప్రయత్నం చేస్తున్నాము. రాజకీయాలతో సంబంధం లేకుండా శాశ్వత పరిష్కారం అందిస్తామని అన్నారు.

భారతీయ జనతా పార్టీ జవహర్ నగర్ డంప్ యార్డ్ కి వ్యతిరేకంగా అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తుంది. అనేక కేసులు అయ్యాయి, మా వాళ్ళు జైలు పాలు కూడా అయ్యారు. నేను ఈ ప్రాంత ఎంపీగా శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకుంటాము. చెత్త సేకరణ నిర్వహణ రాంకీ సంస్థ చేస్తుంది. కానీ ప్రతిరోజూ వచ్చే చెత్తలో సగం కూడా రీసైకిల్ చేయడం లేదు. దీనివల్ల చెత్త పేరుకుపోతుంది, దాని నుండి వచ్చే చెడు నీటితో భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. జేఏసీ లు పోరాటం చేస్తున్నాయి కానీ పెద్ద పెద్ద లాయర్లను పెట్టుకొని తప్పుడు రిపోర్ట్స్ ఇచ్చి బయటపడుతున్నారు తప్ప వీరికి నిజాయితీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆఅఅ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఎఓఅ చైర్మన్ బొమ్మల్లపెల్లి నరసింహ, జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య, శాంతి కోటేశ్ గౌడ్, బుద్ధి శ్రీనివాస్, విక్రమ్ రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఏంఅ నాయకులు, జవహర్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవద్దు - సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం

### డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు భూమి కేటాయిస్తే తామంతా రాజీనామాలకు కూడా సిద్ధపడతాం - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**రంగారెడ్డి జిల్లా. ప్రజాబలం ప్రతినిధి** కొంగరకలాన్‌లో జరిగిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశం వేదికగా సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వివాదం చర్చనీయాంశమైంది. కొత్తూరు మండలంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ భూమి కేటాయించొద్దు అని డిమాండ్ చేస్తూ కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, సీనియర్ నేత, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల సర్పంచులు 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమక్షంలో స్థానిక ప్రజాప్రతినిధులు తమ నిరసనను గట్టిగా వినిపించారు. అధికారులు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోకూడదని, ప్రజల అభీష్టమే పరమావధిగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. దీనికి మద్దతుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలెక్టర్‌తో మాట్లాడుతూ... ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్టి డంపింగ్ యార్డ్ కోసం భూమి కేటాయిస్తే తామంతా రాజీనామాలకు కూడా సిద్ధపడతామని హెచ్చరించారు. సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఈ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

## ఇన్సూరెన్సు భార్యను హతమార్చిన భర్త

ఖమ్మంఇన్సూరెన్సు డబ్బుల కోసం భర్త ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను దారుణంగా కొట్టి హతమార్చాడు. ఆపై తానే ఉరివేసుకొని చనిపోయినట్లు చిత్రీకరించాడు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం గోల్ తండాలో దారుణ ఘటన జరగింది. బంధువులు ఇన్సూరెన్స్ డబ్బుల కోసం భర్తే తన భార్యని హత్య చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఇంటిపై 80 లక్షలు లోన్ ఉంది, ఆమె పేరు మీద కోటి రూపాయల ఇన్సూరెన్స్ ఉంది. ఇన్సూరెన్స్ క్లెయిమ్ కోసం భార్యని చిత్రవద చేసి, చివరకు హత్య చేసినట్లు ఆరోపణ. గతంలో భార్యను కింద పడేసి పిడిగుద్దులతో హింసించిన దృశ్యాలు చూపించి.. భర్త శాడిజాన్ని బంధువులు చూపెట్టారు. 14 సంవత్సరాల క్రితం పెళ్లి చేసుకొని ఇద్దరు బాబులతో తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు స్టేజి దగ్గరలోని గోల్ తండాలో మీనాక్షి, శివాజీ దంపతులు కాపురం ఏర్పాటు చేసుకున్నారు.

# పీఎంజీఎస్‌వై పనులకు తెలంగాణకు మరిన్ని అనుమతులు, నిధులు ఇవ్వాలి : మంత్రి సీతక్క

**రాష్ట్రాలపై 40 శాతం భారం వేయకుండా, గతంలో మాదిరిగా 100% నిధులను కేంద్ర ప్రభుత్వమే భరించాలి**

**ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ, వన్యప్రాణి చట్టాల వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయి**

**ఆదివాసీల అభివృద్ధికి అడ్డుగా ఉన్న చట్టాలను సవరించాలి**

**దక్షిణాది రాష్ట్రాల్రావీ+హ్ ప్రాంతీయ సమావేశంలో మంత్రి సీతక్క విజ్ఞప్తి**

**సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రతినిధులు**

**కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం చూపిస్తామని వెల్లడి**

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన (PMGSY) కింద తెలంగాణకు మరిన్ని రహదారి పనులు మంజూరు చేయాలని, ముఖ్యంగా ఆదివాసి గిరిజన మారుమూల ప్రాంతాల్లో రహదారి అనుసంధానానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



హైదరాబాద్‌ల దక్షిణాది రాష్ట్రాల PMGSY ప్రాంతీయ సమావేశంలో మంత్రి సీతక్క పాల్గొని రాష్ట్ర సమస్యలు, అవసరాలను కేంద్ర ప్రభుత్వ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ




సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి అతిథి సింగ్, ఎన్ఆర్ఐడీఏ డైరెక్టర్ జనరల్, దక్షిణాది రాష్ట్రాల అధికారులు, జుచీజ లు, జజు లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత 25 ఏళ్లుగా PMGSY గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి, మార్కెట్లకు రాకపోకలను మెరుగుపరిచిందన్నారు. ప్రస్తుతం ఈ పథకం మారుమూల గ్రామాలు, ఆదివాసి గిరిజన గూడెలను, మైదాన ప్రాంతాలతో అనుసంధానం చేస్తుంది అన్నారు.

అయితే గతంలో ప్రధానమంత్రి గ్రామీణ యోజన పథకానికి 100% నిధులను కేంద్ర ప్రభుత్వమే భరించేదని,

కానీ కేంద్ర ప్రభుత్వం నిబంధనలు మార్చి రాష్ట్రాలపై 40 శాతం భారం వేస్తోందని, ఆ విధానాన్ని పునఃసమీక్షించాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన, భౌగోళికంగా క్లిష్టమైన ప్రాంతాల రాష్ట్రాలకు ప్రత్యేక సడలింపులు అవసరమని తెలిపారు.

ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ ఆసిఫాబాద్ వంటి ఆదివాసి, గిరిజన ప్రాంతాల్లో అటవీ, వన్యప్రాణి చట్టాల కారణంగా రోడ్డు పనులకు అనుమతులు ఆలస్యమవుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. గిరిజనాభివృద్ధి, గ్రామీణ రవాణా సౌకర్యాల దృష్ట్యా అటవీ, వన్యప్రాణి నిబంధనల్లో అనుకూల మార్పులు చేయాలని కేంద్రాన్ని కోరారు.

ఇప్పటికే ఉన్న పాత రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్న ప్రాంతాల్లో పునర్నిర్మాణం, అప్‌గ్రేడేషన్ పనులకు కూడా అటవీ నిబంధనలు అడ్డంకిగా మారాయన, ఆయా పనులకు సులభంగా అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అటవీ సంరక్షణ చట్టాల్లో ఈ మధ్య తెచ్చిన మార్పులు ఆదివాసీల అభివృద్ధికి అటంకంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, నాణ్యమైన రోడ్ల నిర్మాణం, నిర్వహణలో ఆధునిక సాంకేతికతలను వినియోగిస్తోందని మంత్రి తెలిపారు. గ్రామీణ రహదారుల నిర్వహణ కోసం హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌ను రాష్ట్రం అమలు చేస్తోందన్నారు. PMGSY-4 కింద తెలంగాణలో ఇంకా అనేక ప్రాంతాలకు రోడ్డు అనుసంధానం అవసరమని, మార్కెట్లు, పాఠశాలలు, ఆస్పత్రులు, అభివృద్ధి కేంద్రాలకు గ్రామీణ ప్రజలు సులభంగా చేరుకునేలా మరిన్ని పనులు మంజూరు చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖను కోరారు.

మంత్రి చేసిన విజ్ఞప్తులపై కేంద్ర ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తావించిన అంశాలు, అభిప్రాయాలు, అభ్యంతరాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తామని కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సెక్రెటరీ అతిథి సింగ్ తెలిపారు. అటవీ, వన్యప్రాణి చట్టాల కారణంగా ఎదురవుతున్న సమస్యలపై కేంద్ర స్థాయిలో చర్చించి, పనుల వేగవంతానికి తీసుకోవాల్సిన చర్యలను పరిశీలిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక అనుమతుల మంజూరు అంశాన్ని కూడా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 22**ములుగు జిల్లా వెంకటాపురం నుగురు మండలంలోని ఆలుబాక గ్రామ శివారులో వెంకటాపురం వెళ్లే స్టేట్ హైవే రోడ్ నెం.12 కు ఎడమవైపు ఒక గుర్తు తెలియని వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొనగా మృతి చెందినాడు.

మృతుడి వివరాలు:

వయస్సు: సుమారు 60-65 సంవత్సరాలు

ఎత్తు: సుమారు 5.2 అడుగులు

దుస్తులు: పొడుగు చేతుల తెలుపు చొక్కా, పసుపు రంగు పూలు కలిగిన నలుపు లుంగీ

చొక్కా ముందు భాగంలో రక్తపు మరకలు ఉన్నాయి, ముఖం ఒక వైపుకు వత్తుకొని ఉంది, వాంతి చేసిన ఆనవాళ్లు ఉన్నాయి.

ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తించినట్లయితే లేదా సంబంధిత సమాచారం తెలిసినట్లయితే దయచేసి క్రింది నంబర్లను సంప్రదించగలరు:

సి.ఐ వెంకటాపురం -- 8712670114

ఎస్.ఐ వెంకటాపురం -- 8712670098

పి.ఎస్. వెంకటాపురం -- 8712670099

ఇట్లు

స్టేషన్ హౌస్ ఆఫీసర్

పి.ఎస్. వెంకటాపురం

## 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో యువజన, పర్యాటక శాఖల ప్రత్యేక కార్యక్రమాలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 22:**తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల యాక్షన్ ప్లాన్ ) ప్రోగ్రామ్స్ నిర్వహించబడుతుంది. ఈ వారము ( 18 మే నుండి 23 మే 2026 వరకు ) యువజన మరియు క్రీడల శాఖ అలాగే పర్యాటకం శాఖ వారం కూడా నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఒ జిల్లా పర్యాటకం అధికారి (ఇంచార్జ్) శ్రీమతి ఐ. విజయ కుమారి ఒక ప్రకటన తెలిపారు. ఐదవ రోజు యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో నిర్వహిస్తున్న (24) సమ్మర్ క్యాంప్ గ్రౌండ్స్ లలో క్లీనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించడమైనది, ఈ కార్యక్రమానికి క్యాంప్ ఇన్చార్జులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

అలాగే పర్యాటక శాఖ ఆధ్వర్యంలో టూరిజం ప్లేజ్ అయినటువంటి కీసరగుట్ట ప్రాంగణంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి టూరిస్ట్ పోలీస్, కీసరగుట్ట గుడి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండను సైతం లెక్క చేయకుండా తునికా కు సేకరణ పైసా కోసం బానుడి తో పోరాటం




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 22 ములుగు** ములుగు జిల్లా గిరిజన ప్రాంతాలకు పురిటి గడ్డగా మారడంతో ములుగు జిల్లా మొత్తం అడవితో నిండిపోయి పచ్చడి చెట్ల మధ్య జీవనం సాగించే గిరిజనులు గిరిజనేతరులు ఇటు వ్యవసాయంపై మరోవైపు అడివిలో దొరికే పండ్లు తేనె ఇప్పపువ్వు గిరిజనులే కాకుండా గిరిజనేతరులు కూడా అడవి పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు ఏజెన్సీ ప్రాంత వాసులకు రెండవ పంటగా తునికాకు సేకరణ ప్రతి పల్లెటూర్లలో ఇంటిల్లుపాది ఉదయం చీకటితో నిద్రలేచి అడవి బాట పడుతూ అడవిలో దొరికే తుని కాకు సేకరణ కోసం చెట్టు చెట్టు గాలిస్తూ దొరికిన తుది కాకు సేకరించి వచ్చి కట్టలు కట్టి కల్లాల వద్దకు తీసుకొని అక్కడ వాటిని అమ్మి వేయడం జరుగుతుంది. దీనితో ఒక్కొక్క తుని కాకు కట్ట 3, 40 మూడు రూపాయల నలభై పైసలు తునికాకు కట్టకు చెల్లిస్తుంటారు



ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరు 150 నుంచి 250 వరకు కట్టలను సరిపడే తునికాకు సేకరిస్తారు దీనితో సీజన్ అయిపోయే వరకు ప్రతి ఒక్కరు ఐదు నుంచి పదివేల మధ్యన వారి సంపాదనగా ఉంటుంది దీనిని గిరిజన ప్రాంతాలలో ఇష్టంగా కు సేకరిస్తూ ఆర్థికంగా సంపాదించుకుంటుంటారు

## హుగ్గెల్లిలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



**జహీరాబాద్, మే 22 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ మండల పరిధిలోని హుగ్గెల్లి గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు జోరందుకున్నాయి. శుక్రవారం గ్రామంలో సిసి రోడ్డు పనులను సర్పంచ్ విమలా శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ. 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని తెలిపారు. ఎస్సీ కాలనీ ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించి, మెరుగైన రాకపోకలు సాగించేందుకు ఈ సీసీ రోడ్డు నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, స్థానిక నాయకులు ఉన్నారు.

## 2026-27 విద్యా సంవత్సరానికి కార్పొరేట్ కాలేజీల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం : షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కొమురయ్య



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 22 2026 ములుగు**2026-27 విద్యా సంవత్సరానికి గాను కార్పొరేట్ ఇంటర్మీడియట్ మరియు ఎంసెట్ కళాశాలల్లో ఉచిత ప్రవేశం పొందుటకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, 10వ తరగతిలో 7.0 జిపిఏ మరియు ఆపై ఫలితాలు సాధించిన ఎస్సీ/ఎస్టీ/బీసీ/ ఈబీసీ/మైనారిటీ/ వికలాంగ విద్యార్థుల నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కొమురయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మెరిట్ ప్రకారం సి జి జి ఆన్‌లైన్ ఆటోమేటిక్ సిస్టమ్ ద్వారా విద్యార్థులకు ప్రవేశం కల్పించబడుతుంది. అర్హులైన విద్యార్థులు http://www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ముఖ్యమైన తేదీలు:

- దరఖాస్తు ప్రారంభ తేదీ: 20.05.2026
- దరఖాస్తుకు చివరి తేదీ: 05.06.2026
- సిజిజి ఆన్‌లైన్ ఆటోమేటిక్ సిస్టమ్ ద్వారా సెలక్షన్ తేదీ: 10.06.2026
- సంబంధిత ఉప సంచాలకులచే సర్టిఫికెట్ వెరిఫికేషన్ తేదీ: 12.06.2026

దరఖాస్తుకు కావలసిన ధృవీకరణ పత్రాలు:

1. కుల ధృవీకరణ పత్రము - మీ సేవ నుండి తీసుకున్నది మాత్రమే
2. ఆదాయ ధృవీకరణ పత్రము - 2026 సంవత్సరం మీ సేవ నుండి తీసుకున్నది మాత్రమే
3. ఎస్ఎస్సీ మార్కుల మెమో
4. ఆధార్ కార్డు
5. రేషన్ కార్డు
6. బ్యాంక్ పాస్ బుక్
7. వికలాంగ ధృవీకరణ పత్రము - వికలాంగులకు మాత్రమే
8. స్టడీ సర్టిఫికెట్లు - 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలంగాణలో చదివి ఉండాలి
9. హాస్టల్ బోనఫైడ్ సర్టిఫికెట్ - ప్రభుత్వ ఎస్సీ/ఎస్టీ/బీసీ హాస్టల్ విద్యార్థులకు మాత్రమే
10. పాస్‌పోర్ట్ ఫోటోలు - 2

అర్హత కలిగిన విద్యార్థులు చివరి తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరడమైనది.

## విజిట్ టు ద మ్యూజియం బస్సు ప్రారంభం జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్




**రాజన్న సిరిసిల్ల జిల్లా,మే - 22(ప్రజాబలం ప్రతినిధి )**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈ నెల 23 వ తేదీ వరకు యువజన, క్రీడ, టూరిజం వారోత్సవాలు కొనసాగుతున్నాయి . ఇందులో భాగంగా విజిట్ టు ద మ్యూజియం ఎట్ కరీంనగర్ లో బాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తరలి వెళ్లే ఆర్ టీ సీ బస్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి, జగన్ మోహన్ రెడ్డి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా యువజన, క్రీడల శాఖా అధికారి ఎ.రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి కోసం క్యూ లైన్
## ప్రభుత్వ బోర్లు లేక నీటి కోసం ప్రజల కష్టాలు
## మిషన్ భగీరథ పైప్ లైన్ లోనీటి చుక్క రాదు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 22 ఏటూరునాగారం** నీటి కోసం కోటి కష్టాలు అన్నట్టుగా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ఆకుల వారి ఘనపురంలో నీటి కోసం క్యూ లైన్ లో నిలబడ్డ పరిస్థితి కనబడుతుంది ప్రభుత్వ బోరింగులు రిపేర్లు చెయ్యక మూలకు పడ్డ చేతిపంపులు
మిషన్ భగీరథ పైప్ లైన్ లో ఉన్న చుక్క నీరు రాణి పరిస్థితి
వేసవికాలం నీటి కోసం బావులు చెరువులు



బోరింగ్ ల వద్ద నీటి చుక్క కోసం గంటల తరబడి నిలబడి పట్టుకోవాల్సిన పరిస్థితి ఏటూరు నగరంలో కనబడుతుంది ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన ప్రజలకు నీరు అందించలేని పరిస్థితి కనబడుతుంది చేతిపంపులు వేయించిన రిపేరు వచ్చి మూలకుపడి పట్టించుకోని అధికారులు చాలామంది కనబడుతున్నారు పలు మార్లు అధికారులకు తెలియజేసిన పట్టించుకున్న పాపాన పోలేదు ఎండలుఎక్కువ కొట్టడంతో బావులలో నీళ్లు లేక బోరింగ్ లో నీరు అడుగంటిపోయి నీరురాని పరిస్థితి ప్రభుత్వ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని నిరుపయోగంలో ఉన్న చేతి పంపులను రిపేర్లు చేసి ప్రజలకు నీటి ని అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు

## 25 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ (ఏడిఈ ,)ఎం,వి, రమణారెడ్డి
## నర్సాపూర్ విద్యుత్ కార్యాలయంలో పనిచేస్తున్న రమణారెడ్డి



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 22 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** నర్సాపూర్ విద్యుత్ కార్యాలయంలో,పనిచేస్తన్న( ఏ డి ఈ )ఎం.వి, రమణారెడ్డి, ఓ కాంట్రాక్టర్ ద్వారా 25, వేలు లంచం తీసుకుంటూ, పట్టుబడ్డట్లు, ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈనెల 20, తేదీన మా కార్యాలయానికి ఓ కంప్లైంట్ వచ్చిందని, ఆ ఫిర్యాదు ఆధారంగా 2023 నుండి2025 వరకు11,కె.వి పనులు చేసిన బిల్లులు మంజూరు కోసం, ఓ కాంట్రాక్టర్ వెళ్లగా 30,వేల రూపాయలు లంచం డిమాండ్ చేసినట్లు తెలిపారు, ఆ కాంట్రాక్టర్కు 3,లక్షల 13, వేల రూపాయల చిల్లర బిల్లులు రావాల్సి ఉండగా లంచం డిమాండ్ చేసినట్లు తెలిపారు, అందుకనే ఈరోజు శుక్రవారం వలపన్ని నర్సాపూర్( ఏ డి ఈ) రమణారెడ్డిని సదురు కాంట్రాక్టర్ లంచం ఇస్తుండగా, పట్టుకున్నామని, ఏసీబీ డిఎస్పి, సుదర్శన్ తెలియజేశారు, అలాగే ఏడిఈ రమణారెడ్డి ఇంట్లో కూడా శోధాలు చేస్తున్నట్లు తెలిపారు...

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు
## నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే-22 (ప్రజాబలం ప్రతినిధి)**శ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో శ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి



పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా అధికారులు సిబ్బంది

## కొత్త పెన్షన్ల మంజూరుపై ప్రభుత్వం కీలక ప్రకటన...
## జూన్ 2నుండి పంపిణీ

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త పెన్షన్లు.. ఇందిరమ్మ ఇళ్లు.. రేషన్ కార్డుల కోసం నిరీక్షిస్తున్న వారికి తీపి కబురు అందించింది.× ఇప్పటికే వీటి కోసం దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తున్న వారి సంఖ్య గణనీయంగా ఉంది. కాగా, బడ్జెట్ లో ఇప్పటి కే ప్రకటించిన రెండు లక్షల పెన్షన్ల తో పాటుగా రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం ముహూర్తం నిర్ణయించింది. దరఖాస్తులు.. అర్హతల పైనా నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో ప్రభుత్వం వీటికి సంబంధించి మరో ముఖ్య నిర్ణయంతో ముందుకు వెళ్తోంది. తెలంగాణలో కొత్త పెన్షన్లు.. ఇందిరమ్మ ఇళ్లు.. రేషన్ కార్డుల కోసం వేచి చూస్తున్న లబ్ధిదారులకు ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీ నుంచి రెండు లక్షల మందికి కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ ప్రకటించారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయలేదని ఆరోపించారు.

## ఒకే హాస్పిటల్‌లో 2000 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్
## అరుదైన రికార్డ్ సాధించిన నిమ్స్
## అభినందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 22 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**నిమ్స్ హాస్పిటల్ మరో అరుదైన మైలురాయిని చేరుకుంది, దేశంలో 2,వేల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసిన ప్రభుత్వ హాస్పిటల్‌గా రికార్డు సృష్టించింది, 1989,లో నిమ్స్‌లో తొలి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయగా, తాజాగా 2000ల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసినట్టు, నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప, శుక్రవారం ప్రకటించారు, నిమ్స్ యూరాలజీ, నెఫ్రాలజీ, విభాగం డాక్టర్లు, సిబ్బంది, అద్భుతమైన పనితీరుతోనే ఈ అచీవ్‌మెంట్‌ను సాధించగలిగామని బీరప్ప, తెలిపారు, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిమ్స్‌కు సంపూర్ణ సహకారం అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, డాక్టర్ బీరప్పకు, కృతజ్ఞతలు తెలిపారు,ఇప్పటివరకు 2000, మంది కిడ్నీ రోగులకు నూతన జీవితం ప్రసాదించిన నిమ్స్ ముఖ్యంగా పేద, మధ్యతరగతికుటుంబాలకు పెద్ద అండగా నిలిచింది. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో దాదాపు 95 శాతం మంది రోగులు ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా పూర్తిగా ఉచితంగా చికిత్స పొందినట్లు బీరప్ప, వెల్లడించారు, శస్త్రచికిత్స మాత్రమే కాకుండా, అవయవ మార్పిడి అనంతరం జీవితాంతం అవసరమయ్యే మందులను కూడా ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు,
ఈ సందర్భంగా నిమ్స్ యూరాలజీ,విభాగం హెడ్, డాక్టర్ రాహుల్ రాజ్‌ను, బీరప్ప, అభినందించారు. యూరాలజీ విభాగం ఆధ్వర్యంలోనే ఈ ఘనత సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. క్లిష్టమైన బహుళ రక్తనాళాల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు, చిన్నారుల్లో ట్రాన్స్‌ప్లాంట్లు, రీ-ట్రాన్స్‌ప్లాంట్లు,వంటి సవాలుతో కూడిన ఆపరేషన్లను యూరాలజీ టీమ్ విజయవంతంగా నిర్వహించిందని,ఆయన పేర్కొన్నారు, దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో తొలి రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ కూడా నిమ్స్‌లోనే నిర్వహించడం విశేషం,నిమ్స్ వైద్య బృందానికి మంత్రి అభినందనలునిమ్స్ వైద్య బృందం సాధించిన ఈ అరుదైన ఘనతపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అభినందనలు తెలిపారు, ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనూ అత్యాధునిక వైద్యం అందించగల సామర్థ్యం తెలంగాణకు ఉందని నిమ్స్ మళ్లీ మళ్లీ నిరూపిస్తోందన్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో అవయవ మార్పిడి సేవలను మరింత విస్తరించి, పేదలకు ఉచితంగా అత్యాధునిక, ఖరీదైన వైద్య సేవలు అందించేందుకు, చర్యలు తీసుకుంటున్నామని, ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఇటీవల గాంధీ హాస్పిటల్‌లో 6 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో పాటు అత్యాధునిక వసతులతో కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు, అలాగే సనత్‌నగర్,లోని టిమ్స్, హాస్పిటల్‌లో కూడా ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ ఎక్సలెన్స్ సెంటర్‌ను,ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్లను సైతం అందుబాటులోకి తీసుకొస్తున్నామని మంత్రి వెల్లడించారు, దీంతో ప్రభుత్వ రంగంలోనే అత్యాధునిక అవయవ మార్పిడి సేవలు మరింత విస్తృతంగాఅందుబాటులోకి వస్తాయన్నారు....

## శారీరక దృఢత్వం ప్రతి ఒక్కరికి అత్యంత అవసరం..

**- దేశ భవిష్యత్తు కోసం యువత పాటుపడాలి.**
**- జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు....**
**- ఎండల తీవ్రత నుంచి బయటపడేందుకు తాగునీరు వినియోగం పెరగాలి.**
**- డాక్టర్ హేమంత్ న్యూరో ఫిజీషియన్**

నాగర్ కర్నూల్... చిన్నతనం నుండే ప్రతి విద్యార్థి తన శరీర దృఢత్వాన్ని పెంచుకునేందుకు కృషి చేస్తూ యువత దేశ భవిష్యత్తు కోసం పాటుపడాలని జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ మైదానంలో లక్ష అథ్లెటిక్స్ కోచింగ్ అకాడమీ కోచ్ మల్లేష్ ఆధ్వర్యంలో నిత్యం శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రముఖ న్యూరాలజీ వైద్యులు డాక్టర్ హేమంత్ కుమార్ న్యూరో ఫిజీషియన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ అకాడమీ ఏకరూప 60 దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా అదనపు ఎస్పి హాజరై మాట్లాడారు. తరగతి గదుల్లో విలువలతో కూడిన విద్యతో పాటు శరీర దృఢత్వాన్ని పెంచుకునేందుకు మైదానంలోనూ నిత్యం వ్యాయామం ఎంతో అవసరం అన్నారు. అందుకు నిత్యం విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న మల్లేష్ సేవలు అభినందనీయమని కఠోర శిక్షణ గుర్తించిన ప్రముఖ న్యూరాలజీ వైద్యులు డాక్టర్ హేమంత్ న్యూరో దాతృత్వం ఎంతో గొప్పది



అన్నారు.30 విద్యార్థులందరికీ స్పోర్ట్స్ ఏకరూప దుస్తులను పంపిణీ చేయాలనుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు.వాటి విలువ 50వేల రూపాయల ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన ప్రముఖ వైద్యులు డాక్టర్ హేమంత్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించుకోవాలని ప్రస్తుతం ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని నీటిని ఎక్కువగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వి. ప్రియాంక, ఈ.ఎన్.టి.స్పెషలిస్ట్ డాక్టర్ త్రినాథ్, స్కిన్ స్పెషలిస్ట్ డాక్టర్ వివేక్ ఫిజియోథెరపీ నిర్వాహకులు చంద్రపాల్ రెడ్డి,కోచ్ మల్లేష్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ
## గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మే 22 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి రాజు కూతురు వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనా గారి కొండల్ రెడ్డి, అదేవిధంగాపెళ్లి కార్యక్రమంలో మర్పల్లి మండల నాయకులు పెద్దలు సీనియర్ నాయకులు మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్, మర్పల్లి గ్రామ సర్పంచ్ మధుగు రామేశ్వర్, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వధూవరులను ఆశీర్వదించినట్లు తెలిపారు

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికతో ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు.

**సంక్షేమ పథకాలకు అర్హుల జాబితా వెంటనే సిద్ధం చేయాలి.**

**మంత్రి దనసరి అనసూయ సీతక్క.**







**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 22 2026 ములుగు**శుక్రవారం "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా స్థాయి సమావేశాన్ని లీలా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర గేయం "జయ జయహే తెలంగాణ" ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ద్వారా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయని తెలిపారు. 2026 మార్చి 6 నుండి జూన్ 12 వరకు జరుగుతున్న ఈ కార్యక్రమంలో గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలు పూర్తి చేసుకొని నేడు జిల్లా స్థాయి సమావేశం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మక పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని మంత్రి పేర్కొన్నారు. పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి, జిల్లా స్థాయి సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

మే 18 నుండి 23 వరకు జరుగుతున్న "యువత మరియు క్రీడలు" వారోత్సవాలు స్ఫూర్తితో యువతను క్రీడల్లో ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నరకం వడ్లకు బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల మంజూరు, పథకాల అమలు చేస్తున్న తీరును వివరించారు.ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం,రోజు విడిచి రోజు రాగి జావ, వేడి పాలు అందించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి భద్రత కల్పిస్తామని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం విస్తరిస్తామని, దివ్యాంగ ఇంటర్ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పంట వైవిధ్యీకరణ, సహజ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామన్నారు.

అధికారులు ప్రజలతో సన్నిహితంగా మమేకమైతు పారదర్శకతతో పథకాలను అమలు చేయాలని మంత్రి సూచించారు. లబ్ధిదారుల జాబితాను పథకాల వారీగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రామచంద్రపూర్ గ్రామ శివారులోని 10 వేల ఎకరాల పై చిలుకు భూములకు రీ సర్వే నిర్వహించమన్నారు. ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఆలయ అభివృద్ధి కోసం 22 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించి నష్టపరిహారం చెల్లించడం జరిగిందన్నారు. ఆలయ పరిసరాలను మరింత సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా ములుగు నియోజకవర్గానికి అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించామని, ములుగు జిల్లాలో నూతనంగా 38వేల పైచిలుకు పెన్షన్లను జూన్ రెండవ తేదీన అందించనున్నట్లు తెలిపారు. పథకాల అర్హుల జాబితా వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి సమస్యలు లేవని ధాన్యం తరలించడానికి లారీలు సరిపడా అందుబాటులో ఉన్నాయని రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ములుగు జిల్లా స్థానిక యువతి యువకులను నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని 80 నుంచి సుమారు 100 ప్రభుత్వ రంగ, ప్రైవేట్ బహుళ జాతి కంపెనీలతో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు తెలిపారు.

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ములుగు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండే విధంగా కృషి చేయాలని సూచించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు గ్రామాల సర్పంచ్ లు గ్రామ అభివృద్ధికి కట్టుబడి కృషి చేయాలన్నారు. ప్రజల సమస్యలను, కష్టాలను, కన్నీళ్లను తుడవడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గ్రామాలు నిరంతరం పరిశుభ్రంగా ఉండే విధంగా చూడడం కోసం పారిశుధ్య కార్మికులను సక్రమంగా ఉపయోగించుకోవాలన్నారు.ప్రభుత్వం ఇప్ప చెట్ల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తుందని ఇప్ప పువ్వు తో అనేక లాభాలు ఉన్నాయన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే 25వ తేదీ నుంచి మహిళా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పూర్తయిన కార్యక్రమాలు, నిర్వహించిన కార్యక్రమాల వారీగా జరిగిన అభివృద్ధి, వివిధ పథకాల లబ్ధిదారుల సంఖ్యను తెలియజేశారు. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా ప్రతి అర్హుడికి చేరవేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామసభలలో, ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమాలలో స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరిస్తున్నామని అన్నారు. అధికారులు ఫీల్డ్ స్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించాలని, లబ్ధిదారుల జాబితాను పథకాల వారీగా సిద్ధం చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

మంత్రి అనసూయ సీతక్క స్త్రీ నిధి ద్వారా 112 మహిళా సంఘాలకు 2 కోట్ల 25 లక్షల రూపాయలను, బ్యాంకు లింకేజి ద్వారా 175 మహిళ సంఘాలకు 16 కోట్ల 15 లక్షల రూపాయలను, ములుగు మున్సిపాలిటీ మెప్మ 25 సంఘాలకు రెండు కోట్ల 2 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.

వివిధ గ్రామాలకు చెందిన 140 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పెగడపెల్లి, కాసిందేవి పేట,రాయినిగూడెం గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ సుధీర్ రామ్నాద్ కేకన్, ఐ టి డి ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ లెనిన్ వస్సల్ టోప్పో, జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మెన్ రవీందర్ రెడ్డి,ఆర్డీవో వెంకటేష్, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ ప్రపంచం పెట్టుబడులకు స్వర్గధామం

**ప్రజా పాలన లో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా ముందుకు సాగుతాయి**

**రెండేళ్ల లో రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి పరుగులు తీసింది :**

**పట్నం మహేందర్ రెడ్డి**







**రంగారెడ్డి జిల్లా. ప్రజాబలం ప్రతినిధి** ఫ్యూచర్ సిటీ ప్రపంచం పెట్టుబడులకు స్వర్గధామం నిలుస్తుందని, ప్రజా పాలన లో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా ముందుకు సాగుతాయని శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేయడమే కాక ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం దోహదపడుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు.

శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరం ప్రారంభించి, ప్రజలతో కలిసి బీపీ చెక్ చేసుకున్నారు.

జిల్లా స్థాయి కార్యక్రమాన్ని రాష్ట్ర గీతాన్ని అలపనతో ప్రారంభించి, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ప్రజా సమస్యలే పరిష్కారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రెండేళ్ల కాలంలో రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు తీసాయని అన్నారు. పది కార్యక్రమాల అమలులో భాగంగా జిల్లాలో 2 లక్షల 97000 మంది రైతులకు 722 కోట్ల రైతు భరోసా అందించడం జరిగిందని, రైతు బీమా పథకం కింద జిల్లాలో 735 మంది రైతు కుటుంబాలకు 367 కోట్ల ఆర్థిక సాయం అందించినట్లు వివరించారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున పట్టణ ప్రాంతాలను మినహాయిస్తే జిల్లాలో 16,0 50 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని వీటికి 22 కోట్ల నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో మూడు లక్షల 52000 మంది లబ్ధి చేకూరేలా లక్ష ఆరువేల కొత్త రేషన్ కార్డులు అందించినట్లు తెలిపారు. జిల్లాలో 1,91,000 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లను అందిస్తున్నామని 293 వేల మంది పేద మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశామని ఆయన అన్నారు. జిల్లాలో మహిళల ఉచిత ప్రయాణంలో భాగంగా 203 కోట్ల టికెట్లను మహిళలకు అందించి ఉచిత ప్రయాణాలను కల్పించడం ద్వారా ప్రభుత్వం 977 కోట్ల ఆర్థిక భారాన్ని మోస్తుందని తెలిపారు. ఫ్యూచర్ సిటీపై లేనిపోని ఆరోపణలు తగవని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం తో పాటు ప్రపంచం పటంలో ఫ్యూచర్ సిటీ పెట్టుబడులకు స్వర్గధామం ఉంటుందని అన్నారు. ఇలా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలన రాష్ట్రాన్ని అన్ని రంగాలు ముందుకు తీసుకుపోతుందని మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

అంతకు ముందు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ మార్చి 6న ప్రారంభమైన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను, సాధించిన విజయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. 99 రోజులపాటు పది అంశాలపై ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు గ్రామ, మండల, నియోజకవర్గ మరియు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. రెండు పడక గదుల ఇండ్లను అర్హత మేరకు లబ్ధిదారులకు లాటరీ పద్ధతిన పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, వ్యవసాయ సాగు ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అదనంగా రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా స్థాయి సమావేశంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

TUFIDC ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి ప్రయోజనం ప్రజలకు లబ్ది చేకూరే విధంగా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశం పెట్టి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.

రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరే విధంగా జిల్లాలోని అన్నీ శాఖలు సమన్వయంతో పని చేసి రంగారెడ్డి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు.

జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు అందరూ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రయోజనలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలనే ధృడ సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని, అట్టి ప్రయోజనలు ప్రజలుకు చేరువయ్యేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేయాలని అన్నారు.

ఇందిరా మహిళా శక్తి సంఘాలకు బ్యాంకు రుణాల చెక్కులను అందించారు. కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే ట్రాన్స్ జెండర్లకు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సమావేశంలో శాసన సభ్యులు కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, వివిధ కార్పోరేషన్ ల చైర్మన్ లు మల్ రెడ్డి రాంరెడ్డి, జ్ఞానేశ్వర్, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, విమెన్ కమిషన్ మెంబర్ సదాలక్ష్మి, జిల్లా అధికారులు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com